హైదరాబాద్ వార్త



# ప్రైవేట్ బడి..అంతులేని దోపిడీ

**-ఇంజనీరింగ్ చదువులకంటే ఎల్‌కెజీకే ఎక్కువ**
**-నర్సరీ,ఎల్‌కెజీ చదువులకే లక్షల్లో ఫీజు**
**-ధనార్జనే ధ్యేయంగా విద్యావ్యాపారం**
**-స్కూల్ యాజమాన్యాల్లో రాజకీయ నాయకులే అధికం**
**-అన్నీ తెలిసినా చూసీచూడనట్లుగా ఉన్నతాధికారులు**



**హైదరాబాద్,జూన్ 19,ప్రభాతవార్త:**
ప్రపంచాన్ని మార్చే బలమైన ఆయుధం విద్య అని, దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షులు నెల్సన్ మండేలా చెప్పిన ఈమాట అక్షర సత్యం అవుతుంది. కానీ అలాంటి ఆయుధం ప్రైవేట్ విద్యాసంస్థల చేతుల్లో బందీ అయిపోయింది.ప్రైవేట్ విద్యాసంస్థలు ధనార్జనే ధ్యేయంగా విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్నాయి. నిబంధనలకు నీళ్ళొదులుతూ విద్యను ఎరగా చూపుతూ అందినకాడికి దండుకుంటున్నారు. విద్యార్థుల ఫీజులు ఇంజినీరింగ్ కంటే ఎల్‌కెజీకే ఎక్కువగా ఉన్నాయంటే ఏమేరకు దోచుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చు. ఫీజుల వివరాలు నోటిష్ బోర్డులో తప్పనిసరిగా పెట్టాలన్న నిబంధన కూడా పట్టించుకోవడం లేదు.అలాగే ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని తల్లిదదండ్రులు కోరుతున్నా..విద్యాధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదని పోతున్నారు ఎందుకంటే యాజామాన్యులు ఎక్కువగా రాజకీయ నేతలు ఉండటం ఏదైనా మాట్లాడితే తమజాబ్‌కు ఏమైనా ముప్పుఉంటుందనే భయంతో అన్నీతెలిసినా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.దీంతో ప్రైవేట్ విద్యాసంస్థలు వ్యాపారం ప్రస్తుతం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుంది.తమ పిల్లలను ఉన్నతవిద్యావంతులు గా చేయాలనే తల్లిదండ్రుల నమ్మకాన్ని యాజమాన్యాలు సొమ్ముచేసుకుంటున్నాయి.

**నర్సరీ, ఎల్‌కెజీకే లక్షలు ..**
ప్రవేట్ కార్పొరేట్ స్కూళ్లు నర్సరీ ఎల్‌కజీ చదువులకు రూ.లక్షల్లో ఫీజులు గుంజుతున్నారు. అడిగేవారు ఎవరూ లేకపోవడంతో మేనేజ్‌మెంట్ ప్రైమరీ క్లాసులకు ఇంజనీరింగ్‌కు మించి ఫీజులు వసూలు చేస్తున్నారు. దీంతో తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అడ్మిషన్ రూపంలో కూడా 5 నుంచి 10వేలు వసూలు చేస్తున్నారు. అలాగే ఏటా 25నుంచి 30శాతం ఫీజులు పెంచుతున్నారు.

**నింబంధనలు ఏం చెబుతున్నాయ్ ..**
ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏస్కూలైనా ఐదుశాతం లాభాలకు మించి పొందడానికి వీల్లేదు. స్కూల్ ఏర్పాటు చేసే సమయంలోనే ఎలాంటి లాభపేక్ష లేకుండా సామాజిక సేవే లక్ష్యంగా స్కూల్ స్థాపిస్తున్నట్లు అఫిడవిట్ సమర్పిస్తారు. విద్యార్థుల నుంచి వసూలు చేసే ఫీజులో 50శాతం వేతనాలు ఉపాధ్యాయుల వేతనాలకు కేటాయించాలన్ని బంధన ఉంటుంది కానీ ఏఒక్క యాజమాన్యం కూడా 20శాతానికి వెచ్చించడం లేదు. పైగా విద్యార్థుల నుంచి ఏటా 25 నుంచి 30 శాతం ఫీజు అధి కంగా వసూలు చేస్తున్నారు. వాస్తవాని కి ఫీజులు పెంచాలంటే జోవో 42ప్రకారం జిల్లా ఫీజుల క్రమబద్ధీకరణ కమిటీ అనుమతి తీసుకోవాలి. కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏటా 25 నుంచి 30శాతం ఫీజులు పెంచడం గమనార్హం.

**ఆటకెక్కిన తిరుపతిరావు కమిటీ సిఫార్సులు..**
ప్రైవేట్ పాఠశాలల్లో అడ్డగోలు ఫీజుల పెంపుపై ప్రభుత్వం 2016లో ఉస్మానియా యూనివర్సిటీ మాజీ విసి ప్రొఫెసర్ తిరుమలరావు నేతృత్వంలో ఓ కమిటీ వేసింది. మౌలిక సదుపాయాలు, విద్యాబోధన ఆధారంగా ఆయా పాఠశాలలను ఎ.బి.సిగ్రేడ్‌లుగా విభజించి 2017లో కమిటీ నివేదిక సమర్పించింది. పెరుగుతున్న నిర్వాహణ ఖర్చుల మేరకు ఏటా 10శాతం ఫీజు పెంచుకోవచ్చునని సూచించింది. దీంతో కార్పొరేట్ యాజమాన్యాలకు ఇది మింగుడు పకడక కోర్టును ఆశ్రయించి కమిటీ సూచనల అమలు ఆదేశాలను నిలుపుదల చేయించి అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నాయి.

## దుర్గం చెరువు డ్రైనేజీ సమస్యను త్వరగా పరిష్కరించాలి

**-అధికారులకు కమిషనర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశం**

**హైదరాబాద్, జూన్ 19,ప్రభాతవార్త:**
దుర్గం చెరువు డ్రైనేజీ సమస్యను సర్వతేమే పరిష్కరించాలని జీహెచ్‌ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కమీషనర్ జోనల్ కమీషనర్ జలమండలి, సిఈ, ఎస్.ఎన్.డి.పి ఈఈ, లేక్స్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మురుగునీటి పైప్ లైన్ సరిగా, క్రమం తప్పకుండా నిర్వహించాలని పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. సివరేజ్ లైన్ స్వతహాగా నిర్వహించి వాకర్స్ కు ఇబ్బందులు లేకుండా జలమండలి చర్యలు తీసుకోవాలన్నారు. చెరువును మరింత సుందరంగా పెంపొందించడానికి పార్కు లో వస్తువులను సమీకరించాలని సి.ఎస్.ఆర్ నిర్వహిస్తున్న వారికి సూచించారు. అక్కడ ఉన్న ఎస్‌టిపి సందర్శించి శుద్ధి వ్యవస్థను అడిగి తెలుసుకున్నారు. థర్డ్ పార్టీతో పాటు నీరీ సంస్థ ద్వారా శుద్ధి చేసిన నీటిని పరీక్షించాలని జలమండలి అధికారులను ఆదేశించారు. ఎస్.ఎన్.డి.పి ద్వారా చేపడుతున్న స్టాామ్ వాటర్ డ్రెయిన్ పనులను పరిశీలించి సెప్టెంబర్ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవిషయంలో జోనల్ కమీషనర్ వారం వారం ప్రగతిని సమీక్షించి ఏవైనా అడ్డంకులు ఉంటే తొలగించి నిర్దేశించిన కాల వ్యవధిలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. కమీషనర్ వెంట శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ సహదేవ్ కేశవ్ పాటిల్, ఎస్.ఎన్.డి.పి సిఈ కోటేశ్వర రావు, జలమండలి అధికారులు, లేక్స్ ఈ ఈ నారాయణ, డిప్యూటీ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



దుర్గంచెర్వు ప్రాంతంలో పర్యటిస్తున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్

## ఎపిలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై విచారణ జరిపించాలి

**పౌర హక్కుల సంఘాల నేతలు డిమాండ్**

**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:**
ఎపిలోని అల్లూరి జిల్లా మారేడుమిల్లిలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని పౌర హక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం, ఎపి రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులను, అమాయకులైన ఆదివాసీలను చంపి, ఎన్‌కౌంటర్ కథలు అల్లుతున్నాయని నేతలు ధ్వజమెత్తారు. గురువారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల నేత ప్రొఫెసర్ జి.హరగోపాల్ తెలంగాణ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావుతో కలిసి మాట్లాడుతూ మారేడుమిల్లి కిట్టుకూరు అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, 2004 చర్చల కమిటీ గాజర్ల రవి అలియాస్ గణేష్‌తోపాటు ఎవోబి స్పెషల్ జోన్ కమిటి అరుణ అలియాస్ అంజులు మృతి చెందారని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ పరిస్థిలను బట్టి చూస్తుంటే రవి, అంజులును పోలీసులు భౌతికంగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపినట్లు అర్థమవుతున్నదని వారు ఆరోపించారు. చట్టాలను, రాజ్యాంగాన్ని ప్రభుత్వాలు ఖాతరు చేయడం లేదని, కేంద్రం ప్రజాస్వామ్యానికి, అరాచకత్వానికి పోటి పెట్టి జూదం అడుతున్నదని, పేద ప్రజలవైపు పోరాడుతున్న మావోయిస్టులను, ఆదివాసీలను ఆపెరేషన్ కగార్ పేరుతో హత్యలు చేస్తున్నదని వారు ధ్వజమెత్తారు. పౌర సమాజం, ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలు శాంతి చర్చలు జరపాలని, కాల్పుల విరమణ చేయాలని కేంద్రానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎపి ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు కలిసి గ్రేహౌండ్స్ బలగాలను ఉపయోగించి ఎన్‌కౌంటర్లు చేస్తూ నక్సలైట్లపై ప్రతికారం తీర్చుకుంటున్నారని ఆరోపించారు. ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జిచే విచారణ జరిపించకపోతే పౌర సమాజాన్ని ఐక్యం చేస్తామని వారు హెచ్చరించారు.



సమావేశంలో మాట్లడుతున్న జి.హరగోపాల్. చిత్రంలో లక్ష్మణ్, నారాయణరావు తదితరులు

## దుర్గం చెరువులో దూకి వివాహిత బలవన్మరణం

**-అల్లుడే చంపాడంటూ మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ**

**సైబరాబాద్ ప్రతినిధి, జూన్ 19 ప్రభాతవార్త**
దుర్గం చెరువులో దూకి వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. సికింద్రాబాద్ అడ్డగుట్టలో తల్లిదండ్రులతో కలిసి నివాసం ఉంటున్న సుష్మ (27) మాదాపూర్‌లోని ఓ కార్యాలయంలో ఉద్యోగం చేస్తుంది. రోజులాగే బుధవారం కూడా ఉద్యోగం కోసం కార్యాలయానికి వెళ్లిన సుష్మ రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో ఆమె తండ్రి బొట్టు అంజయ్య ఆమె పని చేస్తున్న ఆఫీస్ మెనేజర్‌కు కాల్ చేశాడు. అయితే రాత్రి 8:30 గంటలకే సుష్మ కార్యాలయం నుండి బయలుదేరి వెళ్లినట్లు మేనేజర్ తెలిపాడు. సుష్మ స్నేహితులు, బంధువుల ఇళ్లలో వెతికినా కూతురు ఆచూకీ దొరకక పోవడంతో తెల్లవారు జామున నాలుగు గంటలకు సుష్మ తండ్రి అంజయ్య మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దుర్గం చెరువులో మహిళ మృతదేహం తేలుతోందని ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు వెలికితీశారు. ఆ మృతదేహం కనబడకుండా పోయిన సుష్మదిగా గుర్తించారు. ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించిన మాదాపూర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా హస్పటల్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సుష్మ ఫైల్ ఫోటో

**సుష్మ మృతిపై అనేక అనుమానాలు..**
తన కూతురుది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ హత్యేనని సుష్మ తండ్రి అంజయ్య ఆరోపించారు. ఈ ఏడాది జనవరి 30న సికింద్రాబాద్‌కు చెందిన అమృత్‌కు ఇచ్చి ఘనంగా వివాహం చేశామని కట్నంగా భారీగా డబ్బులు, బంగారం, బుల్లెట్ ఇచ్చామని తెలిపారు. అదనపు కట్నం కోసం అల్లుడు అమృత్, అతని అమ్మానాన్న, మరిది వేదిస్తున్నారనితెలిపారు. తన కూతురు సుష్మను అల్లుడే దుర్గం చెరువులో తోసేసి ఉంటాడని ఆరోపించారు. తన కూతురు 3 నెలల ప్రెగ్నెంట్ అని, కానీ అమృత్ ఒక్కసారి కూడా చూసేందుకు రాలేదని, ఇటీవల కూడా గొడవలు జరిగాయని మృతురాలు తండ్రి అంజయ్య తెలిపారు.

## 'చర్లపల్లి చెరువు' అభివృద్ధికి ప్రణాళికలు

**-రూపురేఖలు మార్చేందుకు హైడ్రా సన్నదం**
**-అన్నిశాఖల అధికారులతో కలిసి సందర్శన**
**-పాల్గొన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్రా**



చర్లపల్లి చెరువును సందర్శించిన కమిషనర్ రంగనాథ్, సౌమ్యమిశ్రా తదితరులు

**హైదరాబాద్, జూన్ 19,ప్రభాతావర్త:**
చర్లపల్లి చెరువు రూపు రేఖలు మారనున్నాయి. మంచినీటి సరస్సుగా రూపొందించడమే కాకుండా.. నయన మనోహరంగా దీనిని తీర్చిదిద్దనున్నారు. జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ఆహ్వానం మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ గురువారం చర్లపల్లి చెరువును సందర్శించారు. జైళ్ల శాఖ, హైడ్రాతో పాటు.. స్థానిక రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ అధికారులుకూడా ఈ పర్యటనలో ఉన్నారు. చర్లపల్లి జైలు ప్రాంతంలో ఉన్న 58 ఎకరాల చర్లపల్లి చెరువును ఆధునికీకరించడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడంపై ఇరువురు ఉన్నతాధికారులు చర్చించారు. చెరువు చుట్టూ తిరిగి.. ఇన్‌లెట్, ఔట్‌లెట్‌లను పరిశీలించారు. ప్రస్తుతం చెరువులో కొద్దిమొత్తం నీరు ఉన్నా పరిశుభ్రంగా ఉండడంతో జీవవైవిద్యానికి అవకాశం లభించిందని.. ఇంకా ఈ చెరువు నిండా నీరుంటే మరింత ఆహ్లాదంగా మారుతుందని భావించారు. ఈ క్రమంలో చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి.. పర్యాటక, విహార కేంద్రంగా తీర్చిదిద్దడంపై చర్చించారు. అలాగే కట్టను బలోపేతం చేసి పాత్‌వేను అభివృద్ధి చేయడం వెంటనే చేపట్టాలని అధికారులు నిర్ణయించారు. అలాగే సోలార్ లైటింగ్ సిస్టమ్‌తో పాటు.. సీసీ టీవీ కెమేరా వ్యవస్థను ఏర్పాటు చేస్తే మరింత భద్రత ఉంటుందని భావించారు. ఇలా చెరువులో మంచి నీరు నిలిచేందుకు చేపట్టాల్సిన చర్యలను చర్చించారు.ఇందుకు సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టును రూపొందించాలని హైడ్రా ఇరిగేషన్ ఇంజినీరింగ్ విభాగానికి రంగనాథ్ సూచించారు.

**ఆరేడు చెరువుల నుంచి నీరు..**
హకీంపేట నుంచి నాగిరెడ్డి కుంట, కాప్రా చెరువు, మోతుకులకుంట, బైసన్‌కుంట గొలుసుకట్ట చెరువుల ద్వారా చర్లపల్లి చెరువుకు నీరందుతుంది. ఈ చెరువుకు.. మురుగు నీరు కలవకుండా డైవర్ట్ నాలా కూడా ఉంది. చెరువు చుట్టూ దాదాపు 3 కిలోమీటర్ల మేర నడక దారి అందుబాటులోకి వస్తుంది. చుట్టూ పాత్‌వే, మినీ పార్కులు, చెట్లు, సీటింగ్ సౌకర్యం కల్పించడంతో పాటు.. సీసీటీవీ కెమేరాలు ఏర్పాటు చేస్తే స్థానికులే కాకుండా ఇదో విహార కేంద్రం అవుతుంది. చర్లపల్లి పరిశ్రమలకు చెందిన ప్రతినిధులు సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద నిధులు సమకూర్చడానికి సిద్ధంగా ఉన్నారని సౌమ్య మిశ్రా చెప్పారు. ఒక్కో సెగ్మెంట్‌కు ఎంత ఖర్చు అవుతుందో సమగ్ర నివేదిక ఇస్తే ఆక్రమంలో సీఎస్ఆర్ నిధులు అడగడానికి వీలౌతుందన్నారు. అంతకు ముందు చెరువుకు సంబంధించిన వీడియో చిత్రాలను, చెరువు అభివృద్ధికి చెందిన ప్రణాళికలను జైళ్ల శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో చూపించారు. హైడ్రా అగ్నిమాపక శాఖ అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య, జైళ్లశాఖ ఐజీ మురళీ బాబు, డీఐజీలు డా. శ్రీనివాస్, సంపత్, చర్లపల్లి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ శివకుమార్ గౌడ్, ఓపెన్ జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎల్‌బి స్టేడియాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం బషీర్‌బాగ్‌లోని ఎల్‌బి స్టేడియంలో జరగనున్న యోగ 24 గంటల కౌంట్‌డౌన్ వేడుకలకు కొనసాగుతున్న భారీ ఏర్పాట్లును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి గురువారం సాయంత్రం పర్యవేక్షించారు. కార్యక్రమం నిర్వహణ, భద్రత, బహరంగ సదుపాయాలు, వేదిక ఏర్పాట్లపై మంత్రి అవసరమైన సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, పి.ఎల్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**యోగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**
అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం, శనివారం జరిగే యోగ దినోత్సవ వేడుకలను ప్రజలను విజయవంతం చేయాలని భారత జాతీయ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఈయోగ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు.

## ఫుట్‌పాత్‌పై ఆక్రమణల కూల్చివేత

**అత్తాపూర్ జూన్ 19, ప్రభాతవార్త :**
ఫుట్‌పాత్ వెలసిన ఆక్రమణలు రాజేంద్రనగర్ సర్కిల్ మున్సిపల్ అధికారులు తొలగించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాల మేరకు మైలార్ దేవ్ పల్లి జంక్షన్ నుంచి కాటేదాన్ రోడ్డు వరకు రహదారికి ఇరువైపులా ఉన్న సుమారు 35 నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ ఏసిపి శ్రీధర్ ఆధ్వర్యంలో జెసిబి సాయంతో భారీ బందోబస్తు నిర్మాణాలను నేలమట్టం చేశారు. అక్రమ నిర్మాణాల తొలగింపులో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.ఈ సందర్భంగా ఎసిపి శ్రీదర్ మాట్లాడుతూ....రోడ్డును ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నిబంధనలకు అనుగుణంగా నడచుకోవాలని సూచించారు.



## రోడ్డు ప్రమాదంలో గర్భిణి మృతి

**అత్తాపూర్ జూన్19,ప్రభాతవార్త :** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లర్ నంబర్ 198 వద్ద ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సయ్యద్ ఆశ్ర అనే గర్భిణి మృతి చెందారు.సిఐ నాగేశ్వర రావు....ప్రధాన రహదారిపై నిర్లక్ష్యంగా కారు పార్క్ చేసి, డోర్ తెరవడంతో ద్విచక్రవా హనంపై వస్తున్న భార్యాభర్తలకు తగలడంతో భార్య అదుపుతప్పి పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సు వెనుక చక్రాల కింద పడి సయ్యద్ ఆశ్ర అనే మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై కారును ఆపి డోర్ తెరవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రమాదం జరిగిన వెంటనే కారు డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడని తెలిపారు.సమాచారంతో అందడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లారీ ఢీకొని స్విగ్గీ బాయ్ మృతి..

**పేట్ బషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త :** లారీ డ్రైవర్ నిరక్ష్యంగ్ల ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు చర్చ్ గాగ్లాపూర్‌కు చెందిన వి.సాయికుమార్ (22) స్విగ్గి బాయ్‌గా పని చేస్తున్నాడు. బుధవారం అర్ధరాత్రి తమ ఇంటి నుండి గాజులరామారంలో ఉంటున్న తమ అక్క వద్దకు వెళ్తున్నాడు. మార్గమధ్యంలోనే సూరారం సాయిబాబా నగర్ చౌరస్తాలో వేగంగా వచ్చిన లారీ అతని ఢీకొట్టింది ఈ ప్రమాదంలో సాయి కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద సంఘటనకు చేరుకున్న పోలీసులు శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అన్నదాతలందరికి రైతుబంధు వేయాలి

**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



రాజధాని నగరం చుట్టూ ఉన్న మండలాల రైతులకు రైతు బంధు డబ్బులు త్వరగా వేయాలని డిమాండ్ చేస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి.

**నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరం చుట్టూ ఉన్న రంగారెడ్డి జిల్లాలోని పలు మండలాలకు చెందిన అన్నదాతలకు "రైతుబంధు" డబ్బులు పడలేదని, వీరందరి అకౌంట్లోకి వెంటనే డబ్బులు పడేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సబితారెడ్డి, మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావ్‌కు అన్నదాతలకు రైతుబంధు డబ్బులు వేయాలని వినతిపత్రం ఇచ్చారు. అనంతరం సబితారెడ్డి మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలోని కొన్ని మండలాలకు చెందిన అన్నదాతలకు ఒక్కరికి కూడా రైతుబంధు డబ్బులు వేయకపోవడం విచారకరమన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో వరుసగా ఈ రైతులందరికి రైతుబంధు డబ్బులు పడ్డాయని, ఇప్పుడే ఎందుకు ఆపుతున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. గండిపేట, రాజేంద్రనగర్, శంషాబాద్, మహేశ్వరం మండలాలకు చెందిన రైతులు రైతు బంధు తీసుకునేందుకు అర్హులు కారా? అని ఆమె ప్రశ్నించారు. వీలైనంత త్వరగా ఈ రైతులందరికి రైతుబంధు వేయాలని, లేని ఎడల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని సబితారెడ్డి స్పష్టం చేశారు. సబితారెడ్డి వెంట అన్ని మండలాలకు చెందిన బిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

## గురుశిష్య పరంపర సనాతనధర్మంలో భాగమే



చిన్నారి కళాకారుల నృత్యప్రదర్శనల్లో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త :**
గురుశిష్య పరంపర సనాతన ధర్మంలో ఒక భాగమేనని బాసర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఎ.గోవర్ధన్ అన్నారు. ఎస్.ఎన్.కె నాట్యభారతి 35వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన గురుశిష్య పరంపర కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎ.గోవర్ధన్, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ మోటివేషనల్ స్పీకర్ గంప నాగేశ్వరరావు, నాట్యాచార్యుడు డా. పసుమర్తి శేషుబాబు, నాట్యాచార్యుడు శాంతిమోహన్, చిత్రకళాభూషణ్ బత్తుల బాపూజీ, భమిడిపల్లి నర్సింహమూర్తి తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనం చేసి సంస్థ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. హిందూ సనాతనధర్మంలోలో గురువులకు పెద్దపీటవేసి ఘనంగా సన్మానించుకోవడం అనాదిగా వస్తున్న సత్‌సంప్రదాయమన్నారు. ఎస్ఎన్‌కె గత 35 ఏళ్లుగా ఎన్నో విలక్షణమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి విజయవంతం ప్రదర్శించడం, కళాకారులను ప్రోత్సహించడం ప్రశంసనీయమని సంస్థను, నిర్వాహకులను ఎంతగానో అభినందించి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులకు శుభాశీస్సులందజేసి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చిన్నారుల నృత్యప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించి అబ్బురపరిచాయి.

## సెన్సార్ బోర్డు మాజీ డైరెక్టర్‌కు సన్మానం



నోముల ప్రకాశరావును సత్కరిస్తున్న దృశ్యం

**సికింద్రాబాద్, జూన్ 19 ప్రభాతవార్తః**
సెన్సా న్‌బోర్డు మాజీ డైరెక్టర్, కళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాశరావును ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ ఆఫ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ) తెలంగాణ రాష్ట్ర మీడియా చైర్మన్ కిరణ్ బేజాడి మర్యాదపూర్వకంగా కలిశాల రు. ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నో ముల ప్రకాష్ మాట్లాడుతూ యువ కిశోరం ఉత్సాహవంతుడైన కిర ణ్ బేజాడి తెలంగాణ మీడియా చైర్మన్‌గానే కాకుండా మరింత ఎద గాలని ఆకాంక్షించారు. ఆయనకు అభినందనలు తెలియజేశారు. కా ర్యక్రమంలో భాగ్యనగర్ జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షు దు సత్యం రాంపల్లి, జనరల్ సెక్రటరీ మున్నూరు చందు, నాగులూరి శ్రీ నివాస్ గౌడ్, ఆలయ ప్రధాన అర్చకులు, భక్తులు, పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం : కావ్యాకిషన్‌రెడ్డి



బాలాజీభవన్‌లో పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కావ్యాకిషన్‌రెడ్డి

**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానము లు (టిటిడి), హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అంత ర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హిమాయత్ నగర్‌లోని బాలాజీ భవన్‌లో అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ బర్కత్‌పుర నేతృత్వంలో యోగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి జి.కావ్యాకిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆమె జ్యోతి ప్రజ్వలనం చేసి యోగ కార్యక్రమాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగను నేర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని చెప్పారు. పంజలి యోగ మాస్టర్ శివశంకర్ అందరిచే యోగాసనాలు చేయిం చడం జరిందీ. ఈ కార్యక్రమంలో టిటిడి ఉప కార్యనిర్వాహ ణాధికారి చేతుర్వేదుల సత్యనారాయణ, ప్రతినిధి నీరజ, ధర్మ ప్రచార పరిషత్ ప్రాజెక్టు ఆఫీసర్ విజయలక్ష్మి, ప్రోగ్రాం అసిస్టెంట్ హరినాథ్, నీరజాఅన్నమయ్య, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

## యోగ సాధన ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి



యోగ శిబిరంలో పాల్గొన్న డాక్టర్ కళావతి

**హైదరాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగ దినో త్సవాన్ని పురస్కరించుకుని గురువారం నల్లకుంటలోని టిమ్రిస్‌లో విద్యార్థులకు శిక్షణా శిబిరం కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్యఅ తిథిగా పాల్గొన్న ప్రభుత్వ హోమియో ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కళావతి మాట్లాడుతూ ప్రతిరోజు యోగ సాధన చేయడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునని చెప్పారు. విద్యార్థులు చిన్నతనం నుంచే యోగపై అవగాహన పెంచుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వాణిశ్రీ, యోగా ఇన్‌స్ట్రక్టర్ భవాని, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలి

### -ఆమ్ ఆద్మీ పార్టీ నేత బుర్ర రాముగౌడ్ డిమాండ్



పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు

**సైఫాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** విద్య హక్కు చట్టం అమలు చేయాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని, పాఠ శాల విద్యకు సంబంధించిన డిమాండ్లను అమలు చేయాలని కోరు తూ గురువారం వందలాది మంది ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు పాఠశాల విద్య డైరెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసంద ర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బుర్ర రాముగౌడ్ మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో విద్యార్థులు పుస్తకాలు, యూని ఫామ్ పంపిణి చేయాలని, విద్య భరోసా కార్డును అన్ని తరగతుల విద్యార్థులకు అందించాలని, ఉచిత స్కూటర్ పథకాన్ని అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, విద్యకు బడ్జెట్ 15 శాతం నిధులు కేటాయించాలని, ప్రజలకు పారదర్శకంగా విద్యా ఖర్చులపై డాష్‌బోర్డును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆర్‌టిఇ చట్టం ప్రకారం 25 శాతం ప్రవేశాలను ప్రైవేటు పాఠశాలల్లో అమలు చేయాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ అమలు చేయాలని కోరారు. పైడి మాండ్లపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిత్రంలో ముఠాజైసింహ, సురేందర్, ముచ్చకుర్తి ప్రభాకర్

**చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** అడిక్‌మెట్ డివిజన్‌లో అర్హులైన లబ్దిదారులకు చీఫ్‌మినిస్టర్ రిలీఫ్ ఫండ్(సిఎంఆర్‌ఎఫ్) కింద మం జూరైన చెక్కులను అందించే కార్యక్రమం డివిజన్ బిఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్‌ఎస్ యువతనేత ముఠాజైసింహ, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, అడిక్‌మెట్ డివిజన్ కార్యదర్శి సురేందర్, బిక్షపతి యాదవ్, ఆర్ శ్రీనివాస్, బల్ల ప్రశాంత్, జార్జ్, రాజు, కె ఎం సాయి, లడ్డు, శ్రీకాంత్ యాదవ్, దుర్గేష్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

## యువతను కవిత్వం సాహిత్యంవైపు మరల్చడమే లక్ష్యం : డా. నామోజు బాలాచారి



ఔత్సాహికులకు శిక్షణిస్తున్న డా. ఏనుగు నరసింహారెడ్డి, బాలాచారి, యాకూబ్ తదితరులు

**రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త :** యువతను సాహిత్యం, కవిత్వం వైపు మరల్చడం, కవిత్వ నిర్మాణ పద్ధతులను సవివరంగా బోధించి యువ కవులను ప్రోత్స హించడం ధ్యేయం, ప్రధాన లక్ష్యంగా తెలంగాణ సాహి త్య అకాడమీ ఆధ్వర్యంలో ఒకరోజు కవిత్వ కార్యశాల ఏర్పాటు చేసినట్లు అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి అన్నారు. గురువారం ఉదయం నుండి సా యంత్రం వరకు రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో కవిత్వ నిర్మాణ పద్ధతులపై నిర్వహించిన ఒకరోజు కవిత్వ కార్యశాలను బాలాచారి ప్రముఖ కవి డా. యాకుబ్, ప్రముఖ కవి, సాహితీవేత్తలు డా. ఏనుగు నరసింహారెడ్డి, డా. నాళేశ్వరం శంకరం తదితరులతో కలిసి కార్యశాలను లాంఛనంగా ప్రారంభించి మాట్లాడా రు. ఈ కార్యశాలకు విశేష స్పందన లభించిందని, అన్ని రంగాలకు చెందిన 120మంది ఉత్సాహం కార్యసిద్ధితో పాల్గొన్నారని తెలిపారు. ఇందులో 20 నుండి 60ఏళ్ల వయస్కులు రావడం, కార్యక్రమంలో పెద్దయెత్తున సాహి తీవేత్తలు కూడా పాల్గొనడం విశేషం. కవిత్వ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉదయం ప్రముఖ కవి, సాహితీ వేత్త, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి కార్యదర్శి డా. ఏనుగు నరసింహారెడ్డి వాక్యం-కవితా వాక్యం అనే అం శంపై, మధ్యాహ్నం ప్రముఖ కవి, సాహితీవేత్త డా. నాళేశ్వరం శంకరం కవిత్వం-ఎత్తుగడ, నడక, ముగింపు అంశాలపై శిక్షణ కావించారు. ముగింపు కార్యక్రమంలో సీనియర్ సంపాదకుడు బైపా దేవదాసు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ నిర్వహించిన కవిత్వ నిర్మాణ పద్ధతులు ఒకరోజు కవిత్వ కార్యశాల విజయవంతంగా ముగిసింది.

## ప్రపంచాన్ని సదర్మరాజ్యంగా మార్చాలన్నదే బోధిసత్వ అంబేద్కర్ ఆశయం



బోధిసత్వ అంబేద్కర్ గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆంజనేయరెడ్డి, శ్యామ్‌తాగడే, కె.కె.రాజ, సురేష్, బిక్కు తదితర అతిథులు

**రవీంద్రభారతి, జూన్ 19 ప్రభాతవార్త :** బౌద్ధధర్మం ప్రజల వరకు మాత్రమే కాదని, సశాస్త్రీయం, విశ్వజనీ యమైన ఈ ధర్మాన్ని దేశంలోనే కాక ప్రపంచంలోని ప్రజానీకాన్ని దుఃఖం నుండి విముక్తులను చేసేందుకే బుద్ధుడు రూపొందించాడని, ఆ ధర్మసూత్రాలైన స్వాతం త్ర్యం, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, మైత్రి, కరుణ అందరికీ అవసరమని, యావత్ ప్రపంచాన్ని సద్ధర్మరాజ్యంగా మార్చాలన్నదే బోధిసత్వ అంబేద్కర్ ఆశయమని వక్తలు అన్నారు. దుఃఖ నివారణా మార్గాన్ని చూపెట్టిన బుద్ధుని అనుసరించేందుకు బాబాసాహెబ్ ఈ దీక్షా కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రముఖ సాంస్కృతిక, సామాజిక సేవాసంస్థ లత రాజా ఫౌండే షన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ట్రస్టీ ఉపాసక కె.కె.రాజా నేతృత్వం, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ పిఇఎస్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా బిఎస్ఐల శుభా భినందనలతో బుద్ధ ధమ్మ మిషన్ సమర్పణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో గురువారం రాత్రి జరిగిన బోధిసత్వ అంబేద్కర్ గ్రంథావిష్కరణ ఈ కార్యక్రమానికి ఏపి మాజీ డీజీపి ఉపాసక సి.ఆంజ నేయరెడ్డి (విశ్రాంత ఐపిఎస్) ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాప్రపూర్ణ డా. యెండ్లూరి అనువాదం, ఉపాసక శ్యామ్ తాగడె రచించిన బోధిసత్వ అంబేద్కర్ పుస్తకాన్ని బిక్కు, పిఇఎస్ కార్యదర్శి టి.సురేష్, తెలంగాణ రాష్ట్ర బిఎస్ఐ అధ్యక్షుడు ఉపాసక జి.పరంధాములు, ఆహ్వానితులు ఉపాసకులు కె.కె.రాజా, పిఎస్ఎన్.మూర్తి, ఎస్.సిద్దోజి రావు తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. ముందుగా కె.కె.రాజ సభకు ఆహ్వానం పలికారు. బుద్ధుని బోధనల వెలుగులో బోధిసత్వ అంబేద్కర్ తన ధర్మదీక్షానంతరం వివరించిన విధంగా సమాజాన్ని పున ర్నిర్మాణం చేయాలన్న ఉద్దేశ్యంతోనే ఈ గ్రంథాన్ని వ్రాసా రన్నారు. కుటుంబంలోను, సంఘ జీవనంలోను నిజ మైన బౌద్ధధమ్మ ఆచరణ కోసం, బౌద్ధ సాంస్కృతిక గు ర్తింపును బలపరచి అభివృద్ధిపరచడానికి వివిధ పద్ధతులు మార్గాలను ఈ పుస్తకంలో సూచించినట్లు చెప్పారు.

## వర్మీ కంపోస్టు ఎరువు తయారీపై విద్యార్థులకు అవగాహన



నార్సింగిలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు "వర్మీ కంపోస్టు ఎరువు" తయారీ విధానంను చూపిస్తున్న దృశ్యం.

**నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త :** వంద రోజుల ప్రణాలిక లో భాగంగా గురువారం నార్సింగి మున్సిపల్ కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు "వర్మీ కంపోస్టు ఎరువు" తయారీ విధానంను చూపించారు. ఈ సందర్భంగా కమీష నర్ మాట్లాడుతూ రోజూ ఇళ్లల్లో వెలువడే చెత్త నుంచి ఎరువు ను తయారు చేసుకొని మొక్కలకు వేసుకోవవాలని, ఈ విష యంపై విద్యార్థులు, గృహిణులకు అవగాహన పెంచుతున్నా మన్నారు. రసాయనాలతో కూడిన ఎరువులు వేయడం వలన పర్యావరణం పాడవుతుందని, సహజ సిద్ధంగా తయారు చేసిన ఎరువులను వాడి పండించిన కూరగాయలు, ఆహార ధాన్యాలు, పళ్లను తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. సాధ్యమైనంత వరకు పిల్లలు, పెద్దలు అందరూ బయటి ఆహా రం, చిరుతిండిని తగ్గించి ఇంటిలో అమ్మ తయారు చేసిన ఆహారంను తీసుకుంటే అనారోగ్యం మన దరికి చేరదన్నారు. సేంద్రీయ ఎరువులు వాడడం వలన భూమి సాంద్రత పెరుగు తుందని, కాలుష్యం ఏర్పడదని, ఇలా సాగు చేసి పండించిన ఆహార ధాన్యాలు తిన్న ప్రజలూ ఆరోగ్యంగా ఉంటారని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి వివరించారు. రసాయన ఎరువు లు వాడకంను పూర్తిగా తగ్గించేందుకు అన్నదాతలు శ్రద్ధ చూ పాలని సూచించారు. అలాగే వట్టినాగులపల్లిలో మున్సిపల్ నుంచి సేకరించిన చెత్త నుంచి సేంద్రీయ ఎరువు తయారు చేసే విధానంను శ్రీచైతన్య విద్యార్థులకు చూపించారు. మహి ళలు ఇళ్లలోనే తడి,పొడి చెత్తను వేరు చేసి ఆటోల్లో వేస్తే ఎరు వుల తయారీ మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి రైల్‌రోకోకు ఎమ్మెల్సీ కవిత మద్దతు



ఎమ్మెల్సీ కవితను కలిసిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సదానంద్‌గౌడ్ తదితరులు

**చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ, శాసన మండలిలో పాస్ అయిన బీసీ బిల్లును కేంద్రం ఆమోదించ కుండా తాత్సారం చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి జూలై 17న రైల్ రోకో కార్యక్ర మాన్ని చేపట్టబోతున్నట్లు తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సదానంద్‌గౌడ్ వివరించారు. ఈ మేరకు గురువా రం శాసనమండలి సభ్యురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవితను కలిసి మద్దతు ప్రకటించాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించడానికి సహ కరించాలని కోరారు. బీసీ రిజర్వేషన్‌ల సాధన కోసం పోరా టానికి మద్దతు ఇస్తానన్నారు. భవిష్యత్తులో చేపట్టబోయే ఆందోళనలకు కూడా అండగా నిలుస్తామన్నారు. యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరటానికి స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని ప్రశంసించారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అనునిత్యం స్ఫూర్తినిచ్చే విధంగా సహకరిస్తామన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, గౌడ విద్యార్థి సంఘం, గౌడ ఎంప్లాయిస్ ఫెడరేషన్, గౌడ యువ జన సంఘం, గౌడ రచయితల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్‌గౌడ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గీతా గౌడ్, ఉపాధ్యక్షురాలు వి.శోభ గౌడ్, సుజాతాగౌడ్, విజయ్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నిండా రక్తపు మరకలు...

### -ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కలకలం

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓల్డ్ సంతోష్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఒక ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుందని స్థాని కులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘ టన స్థానికంగా ఒక్కసారిగా కలకలం సృష్టించింది. స్థాని కుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకుని ఇంటి తలుపులు పగుల గొట్టి లోనికి వెళ్లి చూడగా ఇంట్లో మొత్తం రక్తపు మరకలు కనిపించాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. రక్తపు మరకలు పోలీసులను సైతం ఉలిక్కి పాటుకు గురిచేశాయి. క్లూస్‌టీం, ఫోరెన్సిక్ టీంలను రప్పించి ఆధారాలు సేకరించారు. తాళం వేసి ఉన్న ఆ ఇంట్లో ఎవరు ఉంటున్నారన్న వివరాలను స్థానికుల నుం చి సేకరించారు. ఆ ఇంటికి ఎవరెవరు వచ్చిపోయే వారు అనే వివరాలు తెలుసుకోవడానికి పరిసర ప్రాంతాల్లోని సిసి టివి పుటేజిలను కూడా పోలీసులు పరిశీలిస్తు న్నట్లుగా తెలుస్తుంది.

**కుటుంబ సభ్యుల గొడవే..?**

పోలీసుల దర్యాప్తులో బీహార్‌కు చెందిన ధర్మేందర్ కుమా ర్(34)తో పాటు మొత్తం ఆ ఇంట్లో అయిదుగురు వ్యక్తు లు ఉంటున్నట్లుగా తెలిసిందని సమాచారం. ధర్మేందర్ కుమార్ తరచుగా మద్యం సేవించి వచ్చేవాడు. ఇదే క్ర మంలో బుధవారం రాత్రి కూడా పీకలదాక మద్యం సేవిం చి ఇంటికి వచ్చి మిగతా వారితో గొడవ పడ్డాడు. మద్యం మత్తులో కిటికీని చేతితో పగులగొట్టి చేతిని కోసుకు న్నాడు. దీంతో ఇంటి నిండా రక్తపు మరకలు ఏర్పడ్డాయి. గొడవ అనంతరం మిగతా నలుగురు ఇంటి నుంచి బయ టకు వెళ్లిపోగా ధర్మేందర్ మాత్రం మద్యం మత్తులో ఇం ట్లోనే పడుకున్నాడు. మత్తు వదిలిన తర్వాత మెలుకవ వచ్చిన అనంతరం ఇంటికి తాళం వేసి తాను కూడా బ యటకు వెళ్లి పోయాడు. అయితే ఇంట్లో రక్తం మరకల దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారంతో పోలీసు లు అక్కడకు చేరుకున్నారు. ధర్మేందర్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లుగా తెలుస్తుంది.

**చేతి కోసు కోవడం వల్లేనే లేక..?**

ఇంట్లో రక్తపు మరకలు పెద్ద ఎత్తున ఉండడంతో పోలీ సులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు. ధర్మేందర్ కుమార్ చేతి కోసుకోవడం వల్లే రక్తపు మరకలు ఏర్పడ్డాయా లేక మరేదైనా ఉందా అనే కోణంలో కూడా పోలీసులు దర్యా ప్తు జరుపుతున్నారు. ఇంట్లో ఉండే మిగతావారి వివరాల గురించి కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## భర్త కావాలంటూ అత్తారింటి ముందు భార్య నిరాహార దీక్ష

### - 5.ఏళ్లు కాపురం చేసి, కాదుపొమ్మంటున్న భర్త



బండ్లగూడ కార్పోరేషన్‌లో న్యాయం కావాలంటూ భర్త ఇంటి ముందు తల్లితో కలిసి నిరాహార దీక్ష చేస్తున్న భార్య స్రవంతి దృశ్యం

**నార్సింగి, జూన్ 19 ప్రభాతవార్త :** ప్రేమిస్తున్నాను... నిన్నే పెళ్లి చేసుకుంటాను... నీవు లేనిదే నా జీవితం లేద ని నమ్మబలికాడు. 5.ఏళ్లు కాపురం చేశాక... కాదు పొ మ్మన్నాడు. దీంతో బాధితురాలు నాకు నా భర్త కావాలి, న్యాయం కావాలంటూ తన తల్లితో కలిసి భర్త ఇంటి ముందు నిరాహార దీక్షకు దిగింది. వివరాలలోకి వెళితే... ఖమ్మం జిల్లాకు చెందిన స్రవంతి(31) ఎమ్మెస్సీ చదువు తుండగా వై.శ్రీధర్ పరిచయం అయ్యాడు. ప్రేమిస్తున్నా నని, పెళ్లి చేసుకుంటానని చెప్పడంతో పెద్దలను ఎదు రించి ముందుగా ఓ గుడిలో ప్రేమ వివాహం చేసుకు న్నారు. ఇరువురూ తమ తమ కుటుంబ సభ్యులను వదిలేసి శేరిలింగంపల్లిలోని చందానగర్‌లో కాపురం పెట్టారు. ఆ తరువాత ఇరువురి తల్లిదండ్రులు కలిసి మళ్లీ పెళ్లి జరిపించారు. స్రవంతి గృహిణిగా ఉంటుంది. శ్రీధర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. తరుచూ స్రవంతి, శ్రీధర్‌లు తమ తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వస్తు న్నారు. బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ సాయి బాలాజీ నగర్ ప్రాంతంలో శ్రీధర్ తల్లిదండ్రులు ఉంటున్నారు. ఇక్కడికి కూడా తరుచూ ఇద్దరూ కలిసి వచ్చి తిరిగి చందా నగర్‌కు వెళ్లి అక్కడే కాపురం చేస్తున్నారు. ఇంకా వీరికి పిల్లలు కలుగలేదు. ప్రేమ పెళ్లి కావడంతో కట్న,కానుకలు స్రవంతి తల్లిదండ్రులు ఇవ్వలేదు. ఈ కారణాలతో చక్కగా సాగుతున్న వీరి కాపురంలో చిచ్చు రేగింది. భార్య, భర్తలిద్దరు గొడవ పడ్డారు. 6.నెలలుగా ఇరువురూ దూ రంగా ఉంటున్నారు. కాపురానికి వస్తానంటే, ఇళ్ల తాళం వేసుకొని తన భర్త వెళ్తున్నాడని, అత్తారింటికి వస్తే ఇక్కడ కూడా ఇంటికి తాళాలు వేసి వెళ్తున్నారని. నా కొడుకుకి మరో యువతితో వివాహం చేస్తున్నామని, నీవు అవసరం లేదని అత్త పేర్కొంటుందని స్రవంతి కన్నీరుమున్నీ రయ్యింది. ప్రాణానికంటే అధికంగా ప్రేమించే భర్తను నానుంచి దూరం చేసే కుట్ర సాగుతుందని, నాకు నా భర్తనే కావాలని, నాకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం నుంచి తన తల్లితో కలిసి అత్తారింటి ముందు నిరాహార దీక్షకు దిగింది. విషయం తెలుసుకున్న నార్సింగి పోలీసులు ఆమె వద్దకు వచ్చి న్యాయం జరిగేలా కేసులు పెడ్తామని, పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. నేను కేసులు పెట్టేందుకు రాలేదని, నా భర్త కోసం వచ్చానని, తన భర్త వచ్చేంత వరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదని స్రవంతి స్పష్టం చేసింది. దోమలు విపరీతంగా కుడుతు న్నా లెక్క చేయకుండా తాను వెళితే తన భర్తతోనే వెళ్తా నని, లేదంటే నా శవమే వెళ్తుందని స్రవంతి వాపో యింది. ఆమె న్యాయమైన పోరాటానికి స్థానికులు సైతం మద్దతు తెలుపుతున్నారు.

## ఉచిత శిక్షణ కేంద్రాలను సందర్శించిన కార్పొరేటర్



కేంద్రాన్ని సందర్శించిన కార్పొరేటర్ పావనీ వినయకుమార్

**చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** గాంధీనగర్ డివిజన్ వి వి గిరి నగర్ కమ్యూనిటీ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రా బాద్ ప్యారడైజ్ "నివి చారిట బుల్ ట్రస్ట్" వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల ఉచిత బ్యూటిషన్ శిక్షణ.. కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ గురువారం సందర్శించి పర్య వేక్షించారు. శిక్షణ అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మొదటి బ్యాచ్ మహిళలతో మరియు శిక్షణనిచ్చే టిచర్ ప్రవీణ తో కార్పొరేటర్ మాట్లాడారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు త్వర లో స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, వారికి బ్యూటీ షన్ గా మంచి ఉద్యోగ అవకాశం కల్పించేందుకు సహకరిస్తాం అని కార్పొరేటర్ అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలు, విటుడి అరెస్టు

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** గుట్టుచప్పుడు కాకుండా వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళలను టాస్క్‌ఫో ర్స్ పోలీసులు అదుపులోకి తీసుకు న్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని పీసల్‌బండ చౌరస్తా సమీపంలో గత కొద్ది రోజులుగా ముగ్గురు మహిళ లు ఒక ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తు న్నట్లు సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆ ఇంటిపై దాడి చేసి ముగ్గురు మహిళలతో పాటు ఒక విటుడిని అదుపులోకి తీసుకున్నారు. త దుపరి విచారణ నిమిత్తం వారిని సంతో షనగర్ పోలీసులకు అప్పగించా రు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసు కుని దర్యాప్తు జరుపుతున్నారు.

## లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండియా జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మి



జాతీయ కార్యవర్గంతో మందారాజ్యలక్ష్మి, రామచంద్రారెడ్డి, గుండ్లపల్లి శ్రీను తదితరులు

**హైదరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:**
దేశవ్యాప్తంగా సామాన్య పౌరుల న్యాయ హక్కుల పరిరక్షణ, అవగాహన కొరకు చిత్తశుద్ధితో పనిచేసే లీగల్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షురాలిగా మందా రాజలక్ష్మిని ఆ సంస్థ జాతీ య,రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రని మాజీ కారా సలహా మండలి చైర్మన్ మందా రామ చంద్రారెడ్డి, ఎల్.ఆర్.సి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ తెలియజేశారు. ఖైరతాబాద్ లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బిజెపి మాజీ జాతీయ ఉపాధ్యక్షులు శ్యామ్ జాజు, ఇండియన్ బాక్సింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు రాకేష్ మిశ్రా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నిక లో జాతీయ మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన మంద రాజ్య లక్ష్మి కి శుభాకాంక్షలు తెలిపారు. లీగల్ రైట్స్ కౌన్సిల్ ఇండి యా మహిళ సాధికారతకు పెద్ద పీట వేస్తుందని, మహిళలను నాయకురాళ్ళుగా నిలపాలని, రానున్న రోజులలో రాష్ట్ర,జాతీ య, అంతర్జాతీయ అధ్యక్ష స్థానాలు కేవలం మహిళలకే కేటా యించనున్నట్టు తెలపడం శుభసూచకమని అన్నారు. ఈ నిర్ణయం సంస్థకు మహిళల అభ్యున్నతి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

## బూత్‌స్థాయి నుంచి బిజెపి బలోపేతానికి కృషి

### -బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్



బిజెపి బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జిల జాబితాను భరత్‌గౌడ్‌కు అందిస్తున్న టోపీ శంకర్ , శేషసాయి,

**చిక్కడపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి శక్తివం చన లేకుండా కృషి చేయడం జరుగుతుందని ఆ పార్టీ బిజెపి సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు జి.భరత్‌గౌడ్ అన్నారు. గురువారం బిజెపి బూత్ శక్తి కేంద్రాల ఇంచార్జిల మొత్తం జాబితాను మహంకాళి జిల్లా శక్తి కేంద్రాల కన్వీనర్ టోపీ శంకర్, కో కన్వీనర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేష సాయి, బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్ గౌడ్ అందించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి బూత్‌స్థాయిలో పార్టీ పటిష్టతకు ప్రణాళికలను సిద్ధం చేయడా నికి బూత్‌స్థాయిలో బలోపేతం చేయడం చాలా అవసర మన్నారు. కేంద్రంలో మోదీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ల డం, అర్హులైన లబ్దిదారులకు సద్వినియోగం చేసుకునేలా కృషి చేయడం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి కృషి చేయబోతున్నట్లు వివరించారు.

**బల్దియా ఉద్యోగిపై అధికార పార్టీ కార్పొరేటర్ వీరంగం**

**యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త :** యూసుఫ్‌గూడా సర్కిల్ 19 జీహెచ్ఎంసీ కార్యాలయంలో బల్దియా ఉద్యోగిపై రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి వీరంగం సృష్టించారు. నేను పిలిస్తే రావా అంటూ డీఎంసీ సంక్షంలోనే ఏఎంసీ అధికారి బాలరాజుపై కార్పొరేటర్ అతని అనుచరులు అనుచి త వ్యాఖ్యలు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై ఏఎంసీ బాలరాజు మధురానగర్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఐదు మంది బీఆర్ఎస్ పార్టీలో ఉండగా ముగ్గురు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత నుంచి అధికార పార్టీ అండదండలతో కార్పొరేటర్లు ఈ విధంగా ప్రవ ర్తిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



లబ్దిదారులు చుక్క అనురాధకు సిఎంఆర్ చెక్కును అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఎ.అనిల్ కుమార్

## మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ



మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల పునర్‌నిర్మాణానికి సంబందించి డీఈఓను కలిసిన బీజేపీ నేతలు

**శేరిలింగంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని మదీనాగూడ ప్రభు త్వ పాఠశాల ఇటీవల కురిసిన భారీ వర్షానికి వరద నీరు చేరి విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసు కున్న బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిన మహేశ్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాఠశాలను సందర్శించారు. విద్యార్థులు,సహా ఉపాధ్యాయుల గోడును గమనించిన మహేశ్ యాదవ్ వెంటనే విషయాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు.శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్‌తో సహా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వరరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో పూర్వా పరాలను తెలుసుకున్న బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి రవికు మార్,ఎంపి విశ్వేశ్వరరెడ్డిలు సానుకూలంగా స్పందించి వారి లెటర్ హెడ్ ద్వారా రంగారెడ్డిజిల్లా డీఓఈ దృష్టిలో సమ స్యలను వివరించారు. ముఖ్యంగా పాతబడ్డ పాఠశాలను తొలగించి సాఫ్ట్‌వేర్ కంపెనీ,కార్పొరేషన్ ద్వారా గాని నూతన భవనం, తరగతి గదులను పునర్ నిర్మించాలని, అదే విధంగా అప్‌గ్రేడింగ్ 10వ తరగతి వరకు పెంచటంతో పేద,మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని డీఈఓకు లెటర్ ద్వారా వివరించటంతో వారు వెంటనే స్పందించి పాఠశాల పునర్ని ర్మాణం కోసం విద్యాశాఖ అధికారి పూర్ణచంద్రరావు చేతుల మీదుగా ఎన్‌ఓసీ పర్మిషన్ లెటర్‌ను బీజేపీ రాష్ట్ర ఓబీసీ మో ర్చా కార్యవర్గసభ్యులు బోయిన మహేశ్‌యాదవ్‌కు అందజే యటం జరిగింది. ఈ సందర్భంగా బోయిని మహేశ్‌యాదవ్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర నేత రవికుమార్‌యాదవ్, ఎంపి విశ్వేశ్వరరెడ్డి చొరవతో మదీనాగూడ పాఠశాలకు మహర్దశ పట్టిందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రమణయ్య, సురేశ్‌కురుమ, సత్యనారాయణ, కుమార్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వద్ది రాజు రవిచంద్రను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



ఎంపి వద్ది రాజు రవిచంద్రను కలిసిన పాతబస్తీ బిఆర్ఎస్ నాయకులు

**చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త :** హైదరాబాద్ నుంచి శబరిమలైకు పాదయాత్రగా వెళ్లినటు వంటి శ్రీ మణికంఠ పాదయాత్ర బృందం ఎంపి వద్ది రాజు చంద్రను కలిసి జ్ఞాపిక ను అందజేశారు.హైదరాబాద్ నుంచి శబరిమలైకు పాద యాత్రగా వెళ్లినటు వంటి వంద మంది అయ్యప్ప స్వామి భక్తులకు ఎంపి వద్ది రాజు లక్ష రూపాయలు అంద జేసినందు కు హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ కంటెస్ట్ ఎంపి పుస్తె శ్రీ కాంత్, బిఆర్ఎస్ నాయకులు పవన్ రెడ్డి విష్ణు గౌడ్ అయ్యప్ప పాద యాత్ర మహా బృందంతో పాటు పలువురు కలిసి ఎంపి రవిచంద్రకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్దులకు స్కూల్ బ్యాగులు పంపిణీ



పాఠశాల విద్యార్దులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చార్మినార్, జూన్ 19 ప్రభాతవార్త :** చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్ ఆధ్వర్యంలో గురువారం రాహుల్ గాంధీ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి.ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్దులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, చార్మినార్ టిపిసిసి కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి అల్లం భాస్కర్, చాంద్రాయణ గుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్, పర్వతాల రాజేందర్‌తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్‌లో బండి రమేష్ పర్యటన



స్థానికులతో మాట్లాడుతున్న బండి రమేష్

కెపిహెచ్బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త

టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారార్థం విస్తృతంగా పర్యటించారు. బాలానగర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ ఎన్టీఆర్ నగర్లో స్థానిక నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం స్థానికంగా కొత్తగా నిర్మించిన ఈద్గాలో సౌకర్యాలను పరిశీలించారు. స్థానిక ముస్లింల వినతి మేరకు ఇక్కడ ఈద్గాలో బోరు తవ్వించడం గదులకు నవీకరణ చేయడం జరుగుతుందన్నారు. స్థానిక బస్తీల్లో రహదారులు, కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు రమేష్ దృష్టికి తీసుకురాగా అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో మాట్లాడి రహదారులకు ఎస్టిమేషన్ వేయించారు. పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాకు గురికాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని బండి రమేష్ ఎమ్మార్వో, డిప్యూటీ కమిషనర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివకుమార్ గౌడ్, బాల నరసింహ, పప్పు హుస్సేన్, శ్రీనివాస్, మహేందర్, సుధాకర్ రెడ్డి, హర్షత్ సోను, జమ్మూ, నరేష్, ఆర్ సురేందర్, సలీం, శంకర్ గౌడ్, అనిల్, వహాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యే సమీక్ష



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త

కూకట్‌పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోగల వివిధ సమస్యల మీద కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైడ్రా అధికారులు జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్, హైడ్రా అధికారులతో కలిసి సమన్వయ చేసుకుంటూ ప్రజలకి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. వివిధ బస్తి నాయకులు వారి కాలనీలలో ఉన్న సమస్యలు వినతి పత్రాల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులకి ఆ పత్రాలు అందించి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తను పుట్టిన ఊరు కూకట్పల్లి అని గత పది ఏండ్ల పాలన సమయంలో ప్రజలకి కావాల్సిన అన్ని రకాల మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పించామని అన్నారు. సమస్యలు పరిష్కారంతోపాటు ఇక్కడ ప్రజలకి ఎలాంటి లోటు రాకుండా చూసుకునే బాధ్యత తన మీద ఉంటుందని అన్నారు. అలాగే పెండింగ్ పనులుపూర్తి చేసి ప్రజలకి ఇబ్బంది లేకుండా చేస్తామని కృష్ణారావు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి
## -ఎంపి అనిల్ కుమార్ యాదవ్



కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో పార్టీ ఏ బ్లాక్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్, టిపిసీసీ జిల్లా పరిశీలకులు రాచమళ్ల సిద్దేశ్వర్ హజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడానికి నేతలు కార్యకర్తలకు పలుసూచనలు చేశారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలను, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికి మర్చిపోదని, వారికి తగిన రీతిలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఎంపి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మొత్తానికి వెలుగునిస్తుంది అన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను ఆదర్శంగా తీసుకొని కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ మొత్తం హైదరాబాద్‌లో బలోపేతం అవుతుందన్నారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు సేవ చేయడంలో పాటు, చేసిన మేలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం కూడా ముఖ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను, ప్రజలకు చేస్తున్న మేలుకు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీ యువతరానికి ఆదర్శం : డాక్టర్ రవి శేఖర్ రెడ్డి



ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నవనీత్ రాజ్, డాక్టర్స్ జాన్సీ, భావనలతో కలసి రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ రవి శేఖర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు

హైదరాబాద్ జూన్19, ప్రభాతవార్త :

రాహుల్ గాంధి యువతరానికి ఆదర్శం అని ఆయన ఆలోచనలు అనుసర మార్గం అని రాష్ట్ర యువజన. కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని డాక్టర్ రవి శేఖర్ రెడ్డి యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో కలసి గురువారం శ్రీరామ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వార్డులలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు .ఎప్పటికప్పుడు లోకసభలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ .. దేశం కోసం నానమ్మను, తండ్రిని పోగొట్టుకొని , ప్రధానమంత్రి పదవి అవకాశం వున్నా త్యాగం చేసిన రాహుల్ గాంధీ కి హృదయ పూర్వక అభినందనలు అన్నారు. కార్యక్రమములో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ నవనీత్ రాజ్, డాక్టర్ జాన్సీ, డాక్టర్ భావన , యువజన కాంగ్రెస్ నాయకులు వినోద్ కుమార్, గురునాథ్ రావు, వినయ్ కుమార్, నాగరాజ్, కార్తిక్, భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప సభకు బిజెపి నేతలు భారీగా తరలిరండి : వడ్డేపల్లి రాజేశ్వరరావు



ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న రాజేశ్వరరావు

కెపిహెచ్బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త

ఈనెల 22న సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్‌లో నిర్వహించే సంకల్ప సభకు బిజెపి నేతలు భారీగా తరలి వెళ్లాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం రాబోయే 2047 వికాసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా దేశ ప్రజలకు సుపరిపాలన అందిస్తూ ఎన్నో సేవలు చేసుకున్న అమృతకాలం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా కూకట్పల్లి బిజెపి నాయకులు వేడుకలు నిర్వహించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యునిగా ఏడాది కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా ప్రజల కోసం తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు చారిత్రాత్మకమైన నిర్ణయాలతో దేశాన్ని విశ్వగురువుగా చేసే ప్రయత్నంలో నియోజకవర్గంలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సమస్యలను పరిష్కరించి తలలో నాలుకగా ప్రజలకు అండగా నిలుస్తున్న ఈటల రాజేందర్‌కి మద్దతు తెలుపుతూ భాగస్వామ్యం అయ్యేందుకు ఈనెల 22న ఆదివారం ఉదయం 11.00 గంటలకు సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ నందు నిర్వహించే సంకల్ప సభలో పాల్గొనవాల్సిందిగా కోరుతూ వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రజాసంఘాలను కాలనీ సంక్షేమ సంఘాలను కుల సంఘాలను కలిసి ఆహ్వాన పత్రికలను ఇచ్చి సంకల్ప సభలో పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వినోద్ గౌడ్, డివిజన్ నాయకులు ఎమ్.ఎస్.రెడ్డి, భగవంత్ రెడ్డి, వేణు గోపాల్, వెంకటరమణ, కళ్యాణ్, సూరిబాబు, గుప్త, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : తలసాని శ్రీనివాస్ యాదవ్



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధిపొందాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి 34, షాదీముబారక్ 07 ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారు తమ పరిసరాలలో నిరుపేదలైన వారు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో రేదిళి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ అనే గొప్ప పథకాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు టి.మహేశ్వరి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ లు నామన శేషకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, తీళీళీ పార్టీ డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, నాయకులు నాగులు, అశోక్ యాదవ్, శ్రీహరి, నామన సంతోష్, లక్ష్మీపతి, శేఖర్, మహేష్ యాదవ్, ఆరీఫ్, కూతురు నర్సింహ, బలరాం, సత్యనారాయణ, కుమార్ యాదవ్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా కులాలను తెలంగాణలోని బిసి జాబితాలో కలపొద్దు

### -తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం నేతల విజ్ఞప్తి



మాజీ ఎంపీ వి.హనుమంతరావుకు వినతిపత్రం అందచేస్తున్న నేతలు

**ముషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రాంతానికి చెందిన కులాలను బీసీ జాబితాలో కలపవద్దని తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడప శ్రీహరి, తెలంగాణ బీసీ ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక సభ్యులు డాక్టర్ బాగయ్యలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ వి.హనుమంతరావును కలసి వారు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గతంలో తొలగించిన 27 కులాలను తెలంగాణ ప్రభుత్వం బీసీ జాబితాలో కలిపేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. మళ్లీ 27 కులాలను బీసీ జాబితాలో కలిపితే తెలంగాణ బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తొలగించిన కులాలను తిరిగి బీసీ జాబితాలో కలపకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై వీ.హనుమంతరావు సానుకూలంగా స్పందించారని, బీసీ కులాలకు అన్యాయం జరగకుండా, ఈ అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆ కులాలను బీసీ జాబితాలో కలపకుండా ఉండే విధంగా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమం లో తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం యువజన వి భా గం అధ్యక్షులు అంబటి సుధాకర్ గంగపుత్ర పాల్గొన్నారు.

## ముందు జాగ్రత్తలతో వ్యాధులు దూరం

### -ముషీరాబాద్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి

**ముషీరాబాద్, జూన్ 19, ప్రభాతవార్త:** వర్షాకాలంలో అనేక సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే కొద్దిపాటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్‌రెడ్డి సూచించారు. గురువారం ఆయన ఒక ప్రకటన ద్వారా వ్యాధులు రాకుండా ఉండేందుకు తీసుకోవల్సిన జాగ్రత్తలతో పాటు వ్యాధులబారిన పడితే తీసుకోవల్సిన నివారణ మార్గాలను వివరించారు. వర్షాకాలంలో దగ్గు, జలుబు, ఫ్లూజ్వరాలే కాకుండా మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తూ ఉంటాయని గుర్తు చేశారు. మన పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని, వర్షంలో తడవకుండా ఉండాలని, బయటకు వెళ్లేటప్పుడు మాస్క్ ధరించటం మంచిదని అన్నారు. దోమల వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి దోమలు ఇంట్లోకి రాకుండా చూసుకోవాలని, దోమలతెరలు వంటి పరికరాల ద్వారా దోమల నుండి మనల్ని మనం కాపాడుకోవాలని సూచించారు. జ్వరం అన్నది వ్యాధి కాదు కానీ జ్వరం తగ్గకుండా వస్తూ ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాలని, జ్వరంతో పాటు ఏ సమస్యలు ఉన్నా వైద్యులకు చెప్పాలని అన్నారు. జ్వరంగా ఉన్నప్పుడు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, మసాలా ఫుడ్, ఆయిల్ ఫుడ్‌లతకు దూరంగా ఉండాలని, తేలికగా జీర్ణం అయ్యే బ్రెడ్డు, పాలు, గ్లూకోజ్, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు, మజ్జిగ, ఇడ్లీ వంటి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు.

## డ్రైనేజీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



రెజిమెంటల్ బజార్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోని గురుద్వార్ దేవాలయం సమీపంలో రూ. 11 లక్షల వ్యయంతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయనున్న సివిరేజ్ పైపులైన్ పనులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మోండా కార్పొరేటర్ కొంతం దీపికలతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెసస్ నాయకులు చిర్రబోయిన సంతోష్ యాదవ్, వైష్ణవి యాదవ్, బద్రినాథ్ యాదవ్, అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, అరవింద్ యాదవ్ పాల్గొన్నారు.

## సంకల్పసభను విజయవంతం చేయండి : ఎంపీ ఈటల

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** ఈనెల 22న కంటోన్మెంటు మడ్ పోర్ట్ లోని ఇంపీరియల్ గార్డెన్‌లో మల్కాజిగిరి పార్లమెంటు బిజెపి సంకల్ప యాత్రను విజయవంతం చేసేందుకు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఎంపీ ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ సభకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సాల్, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి సీనియర్ నాయకులు మల్లారెడ్డి, ఓ బి సి రాష్ట్ర కన్వీనర్ పిట్ల నాగేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్, మహంకాళి జిల్లా అధికార ప్రతినిధి బిఎన్ శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ పాలనలో అనేక సంక్షేమ పథకాలు



జాంబాగ్ డివిజన్‌లో 11 సంవత్సరాల పరిపాలనపై ప్రచారం చేస్తున్న కార్పొరేటర్

**అఫ్జల్‌గంజ్, జూన్ 19ప్రభాతవార్త:** దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి, దేశాభివృద్ధి కొరకు ఎంతో పాటు పడుతున్నట్లు జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ అన్నారు. గురువారం దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 11 సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్ పరిధిలో బిజెపి నాయకులు కలిసి కరపత్రాల ద్వారా ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు, జగపతి నాయక్, మహేందర్, అరుణ్‌కిరణ్, బాల్‌రాజ్, నవీన్, శ్రీకాంత్, వెంకట్‌రెడ్డి, రాజేందర్‌జైస్వాల్ తదితరులు పాల్గొన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఓం నగర్ కమ్యూనిటి హాల్‌లో అంగన్‌వాడి టీచర్లు నిర్వహించిన అక్షర అభ్యాసం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్ పాల్గొన్ని బాలబాలికలకు అక్షర అభ్యాసం చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లుమంజుల, పుష్ప, ఆశ, విజయలక్ష్మి, ప్రమోద్, జనార్ధన్, రవి, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. అంగన్‌వాడిటీచర్లు, బాల, బాలికలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే రాజాసింగ్ విఫలం
### -మునుకుంట్ల ఆరోపణ

**గోషామహల్, జూన్ 19ప్రభాతవార్త:** ఉస్మానియా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అవసరమైన సదుపాయాలను కల్పించడంలో స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్ 100శాతం విఫలం చెందినట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ శాసనసభ్యులు మునుకుంట్ల ఆనంద్‌గౌడ్ ఆరోపించారు. గౌలిగూడలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసనసభ్యులు టి.రాజాసింగ్ ఆసుపత్రి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా అని అన్నారు. తన సొంతనియోజకవర్గంలో గల వందేళ్ల చరిత్ర కలిగిన అత్యంత ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా ఆసుపత్రి ఉండటంగర్వించాల్సిన విషయమన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాజాసింగ్ ఆసుపత్రిలో వైద్యాధికారులను సంప్రదించి రోగులకు అవసరమైన సదుపాయాలు, కావాల్సిన వైద్య పరికరాల వివరాలను సేకరించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రోగులకు మేలు చేసేందుకు ప్రయత్నించక పోగా రాష్ట్ర ప్రభుత్వం రోగులకు సదుపాయాలనుకల్పనలో విఫలం అయ్యిందని పేర్కొన్ని, చేతులు దుపుపుకోవడం రాజాసింగ్ భాద్యతారాహిత్యానికి నిదర్శమన్నారు. వరుసగా మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యే హోదాలో కొనసాగుతున్న రాజాసింగ్ ఉస్మానియా కనీససౌకర్యాలు లేవని, మార్చురీ దుర్వాసనలతో కంపు కొడుతుందని పేర్కొనడంతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యసేవలను అందించేందుకుగాను ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించే విధంగా చూడాల్సిన భాద్యత ఎంతైనా ఉందన్నారు. చివరకు నియోజకవర్గంలోని ప్రజలు కూడా అనేక ఇబ్బందులకు గురవుతున్నట్లు అన్నారు.

## ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ, సమస్యల పరిష్కారానికి వినతి



కలెక్టర్ మనూ చౌదరికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కెపిహెచ్బి కాలనీ, జూన్ 19, ప్రభాతవార్త

కూకట్పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పాఠశాలలు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ సంబంధిత సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోవాలి కోరుతూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్ మను చౌదరిని కలిశారు. నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, పలువురు స్థానికులతో కలిసి నూతన కలెక్టర్ మను చౌదరికి అభినందనలు తెలిపారు. అనంతరం డివిజన్ల వారీగా ఆయా కార్పొరేటర్లు స్థానికంగా ఉన్న సమస్యలను వినతి పత్రాల ద్వారా కలెక్టరుకు వివరించారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, పాఠశాలల నూతన భవనాల నిర్మాణం, ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రుల సమస్యలు, ఆరోగ్య ఉప కేంద్రాలలో వసతుల కల్పన, ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇళ్ల క్రమబద్ధీకరణ, జీవో 58,59 ద్వారా దరఖాస్తు చేసినవారికి క్రమబద్ధీకరణ తదితర అంశాలపై సత్వరం స్పందించాలని కోరారు. అల్లాపూర్ సర్వే నంబర్ 18లో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలంలో తెలుగు మీడియం, ఉర్దూ మీడియం పాఠశాలలు నిర్మించాలని కోరారు. హైదర్ నగర్ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 145,163లలో వెలసిన సర్దార్ పటేల్ నగర్ మొదలుకొని ఎన్ఆర్ఎస్ఏ కాలనీ వరకు నెలకొన్న ఇళ్ళ నిర్మాణ అనుమతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ కోరారు. సంబంధిత మునిసిపల్ జోనల్ కమిషనర్‌తో మాట్లాడి కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, సభిహ గౌసుద్దీన్, శిరీష బాబు రావు, మందాడి శ్రీనివాసరావు, జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ బాబురావు, తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి హక్కుల పరిరక్షణకు ప్రజలందరూ సంఘటితం కావాలి : రామచందర్‌యాదవ్



బీసీ మహిళా సంఘం సమావేశంలో పాల్గొన్న బీసీ ఐక్యసంఘం రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ తదితరులు

శేరిలింగంపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

బీసీ హక్కుల పరిరక్షణకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వెనుకబడిన వర్గాల ప్రజలందరూ సంఘటితం కావాలని తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గ పరిధిలోని 111 డివిజన్ బీహెచ్ఈఎల్ ఎంఐజీ కాలనీలో మహిళా సంఘం కమిటీ శేరిలింగంపల్లి అధ్యక్షులు రమేశ్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ మహిళా సంఘం కమిటీ ఏర్పాటు కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలుగా సంగమ్మ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షురాలుగా జి.మంగుబాయి, ఉపాధ్యక్షులుగా శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా సాజిదా బేగం, తపస్సు బేగం, కార్యదర్శులుగా శ్రీదేవి, సంయుక్త ఆర్గనైజింగ్ శెక్రటరీల నియామకం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తెలంగాణ బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్‌యాదవ్ మాట్లాడుతూ..బీసీలు బానిసత్వ సంకెళ్లను తెంచుకుని ఐకమత్యంతో అధికారమే అంతిమలక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జనభాలో అగ్రబాగాన ఉన్న వెనుకబడిన కులాలకు రాజ్యాధికారం వచ్చేవరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే సర్పంచ్, మునిసిపాలిటీ, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల ఓట్లు బీసీలకే వేసుకుని గెలిపించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలను సంఘటితం చేస్తూ శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని 10 డివిజన్లలో కమిటీలు వేసి బీసీలను బలోపేతం చేయాలన్నారు. భవిష్యత్తులో బీసీలే ఎమ్మెల్యేలు, ఎంపీలు, సీఎం కావాలని, అందుకు అవసరమైన కార్యచరణ రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి బి.కృష్ణ, బీసీ ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. బీసీల సమస్యలను పరిష్కరించేందుకు కలిసికట్టుగా పోరాటం చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటామన్నారు. కార్యక్రమంలో బీసీ మహిళా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పార్టీకి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారు

**యూసుఫ్‌గూడ, జూన్ 19, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన రహమత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి, అతని అనుచరులు యూసుఫ్‌గూడా జీహెచ్ఎంసీ సిర్కిల్‌లో ఏఎంసీ అధికారి బాలరాజుపై జరిగిన దాడిని కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్, నగర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాదర్శి బండపల్లి భవానిశంకర్ తీవ్రంగా ఖండించారు. స్థానికంగా ప్రజా ప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ అధికారులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దాడికి దిగడం దురుదృష్టకరమని పేర్కొంటూ ఏఎంసీ అధికారి బాలరాజును కలిసి జరిగిన సంఘటనపై భవానిశంకర్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి అద్భుతమైన పథకాలను అమలు చేసి కాంగ్రెస్ పార్టీని ప్రజల వద్దకు చేరే విధంగా అహర్నిశలు కృషి చేస్తూ ఉంటే ఈ విధంగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అతని అనుచరులు పార్టీ ప్రతిష్టకు భంగం కలిగే విధంగా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు రహమత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళల సహకరిస్తుందని అన్నారు. పార్టీలు మారి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారే పార్టీకి చెడ్డపేరు తెచ్చేవిధంగా అధికారులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు పనిచేయవద్దని, అధికారులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎప్పుడూ ఉంటుందని భవానిశంకర్ పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తామని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు, యాదయ్య, అరుణ్‌గౌడ్, సుందర్, ధన్‌హర్, శివ, సువర్ణమ్మ, ఫర్హీదాబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యేలను సత్కరించిన రాజేశ్ యాదవ్



ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేత రాజేశ్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 19 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం 3వ వార్డుకు చెందిన సీనియర్ కాంగ్రెసస్ నేత ఎస్.రాజేశ్ యాదవ్ గురువారం బూత్ కమిటీ సమావేశానికి వచ్చిన రాజ్య సభ సభ్యులు అనీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీగణేష్, పరిశీలకులు సిద్ధేశ్వర్లకు శాలువకప్పి పూల మాలలతోఘనంగా సత్కరించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నిజాంపేట్, జూన్ 19, ప్రభాతవార్త**

నిజాంపేట సబ్ స్టేషన్ నుండి ఉదయం 09:00 నుండి 12:00 గంటలు 11కేవీ జర్నలిస్ట్ కాలనీ, 11కేవీ రాజధాని ఫీడర్ మధ్యాహ్నం 2:00 నుండి 5:00 గంటలు వరకు జర్నలిస్ట్ కాలనీ, బండారి లేఅవుట్ ప్రాంతం, నిజాంపేట గ్రామ ప్రాంతం, ఆదిత్య మడుగు, రాజధాని పాఠశాల ప్రాంతాలలో విద్యుత్ ఉండదని నిజాంపేట ఏఈ తెలిపారు. 11కేవీ వికాస్ ఫీడర్‌లో ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు వికాస్ సాయి కృష్ణజా హిల్స్, కౌసల్య కాలనీ, మా విల్లాస్, 11కేవీ వోల్వో ఫీడర్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బాచుపల్లి ఏఈ తెలిపారు.

**బౌరంపేట సబ్ స్టేషన్ పరిధిలో**

బౌరంపేట సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ కోకాకోలా ఫీడర్‌లో ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు సింహపురి కాలనీ, నెక్స్ విల్లాస్, గోకుల్ భారుదవన్, కె ఎల్ విశ్వవిద్యాలయం, డి ఆర్ కె ఇంజనీరింగ్ కళాశాల, డాలర్ డ్రీమ్స్, మైస్పేస్1, ఎస్.బి.ఐ కాలనీ ప్రాంతాలు. 11కేవీ జున్నమ్ ఫీడర్‌లో ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు సాయి కృష్ణ కాలనీ, రాయల్ విలేజ్, లహరి ఎస్టేట్, ఇందిరమ్మ కాలనీ ప్రాంతాలు. 11కేవీ బౌరంపేట విలేజ్ ఫీడర్‌లో ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 12:00 వరకు బోరంపేట విలేజ్, ల్యాండ్‌మార్క్ 1,2, కీర్తి హోమ్స్, ప్రణీత్ బ్లూమ్స్, తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా బౌరంపేట్ ఏఈ సాయి కిరణ్ ఒక ప్రకటనలో కోరారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATION, HYDERABAD SOUTH AT: ERRAGADDA, HYDERABAD
(Application for reference of a Dispute to Arbitration)
ABR/CF/NO. 99 OF 2020

BETWEEN:
M/s. SSV CHIT FUND PVT LTD., Having its office at 404, Nagasuri Plaza, Plot No. 8, Gayatri Nagar, Behind Maitrivanam, Ameerpet, Hyderabad Rep by its Managing Director, Sri G. VENKATESWARA RAO, S/o.Venugopala Rao,aged about 54 yrs, R/o.Plot No.190/A,Phase III,Road No.76,Jubilee Hills,Hyderabad-500 033. ...DISPUTANT

AND

1. SRI. RAHI KATTA, S/o. Mr. Subba Rao Katta, aged about 52 Years, Occ: Business, Hotal Sree Krishna Grand Plot No.20 &32, Miyapur X Roads, Hyderabad-49. R/o.Plot No.63&64,Flat No.201, Srivari Residency, Bandari Layout, Nizampet, Ranga Reddy District-090
2. SRI. KATTA PREM KUMAR, S/o. K. Subba Rao, aged about 56 Years, Occ: Co-Ordinator, Delhi Public School, Surya No. 74, Khajaguda Village, Golconda Port Hyderabad-08. R/o.Plot No. 537/A2, Road No. 86, H.No.8-2-293/82/JIII/537/ A2, Phase - III, Jubilee Hills, Hyderabad - 500 096.
3. SRI. MUPPALANENI RAMESH BABU, S/o. Chenchu Ramaiah, aged about 53 Years,Occ: Business, Yashoda Buildars and devolapers H.No. 8-3-224/9/5/C, H-42, Madhura Nagar, Hyderabad-38. R/o. H.No. H-42, Madhura Nagar, Hyderabad- 500 038.
4. SRI. AMARANENI MOHAN KRISHNA, S/o. Veera Nagaiah, aged about 48 Years, Occ: Business R/o. Flat. No. 106, Classic Arcade, C Zech Colony, Sanath Nagar, Hyderabad- 018. ...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.3,46,029=00 (Rupees Three Lakhs Fourty Six Thousand Twenty Nine Only) and the same is posted to Date. 08-07-2025 For your appearance the office of BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATION, O/o. DISTRICT REGISTRAR HYDERABAD (SOUTH) ERRAGADDA, HYDERABAD at 3.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATOR on that day the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS AND ARBITRATOR)

M/s. R. CHAKRADHAR
V. VIMALANAND
A. PAVAN SINGH
(Advocates),
(COUNCEL FOR DISPUTANT)
6-1-295/1, Padmaraonagar, Secunderabad.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
కొటేషన్ ప్రకటన
టెండర్ నోటీస్ సం.: కొటేషన్ నోటీస్ సం.01, పని పేరు: 6M Ht ఆర్నమెంటల్ పోల్ యొక్క సరఫరా, స్థాపన, టెస్టింగ్ & కమీషనింగ్ మరియు ఫ్రొజెక్టర్ లైట్ LED ఫిక్చర్‌లు & నియాన్ ఫ్లెక్స్ లెడ్ స్ట్రిప్, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేదీ/చివరి తేదీ, సమయం: 20.06.2025 ఉ.10.30 గం. 23.06.2025 సా.05.00 గం, అధికారి పేరు, చిరునామా, సెల్ నం: శ్రీ M ఇంద్రదీప్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), KZ, 4వ CC కాంప్లెక్స్, ట్యాంక్‌బండ్, సెల్ నం.9154909283. తదుపరి వివరాలు https://www.ghmc.gov.in/ ఫోన్ నం. 9154909283. సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎలక్ట్రికల్), KZ, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
DIPR.No.3841-PP/CL/Advt/1/2025-26, తేది: 19.06.2025

ప్రకటన
మహారాజశ్రీ రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడలో ఐ.పి. నెం 41/2024.
పిటీషన్:
గోలి గణేష్ బాబు, తండ్రి: పూర్ణచంద్రరావు, డో.నెం. 31-4-15, గద్దేవారి వీధి, మాచునగర్, విజయవాడ-13. ...వాది
అండ్
పి. వెంకటరమణ అండ్ అదర్స్ ...ప్రతివాదులు
3వ ప్రతివాది: ఎస్.బాల, తండ్రి: నాగరాజు, 35 సం.లు, ఎ.పి.ఎస్.సి, వైన్ షాపు, బాలాజీనగర్, సర్వీసురోడ్డు, కృష్ణలంక, విజయవాడ-13
5వ ప్రతివాది: షేక్ నాగుల్‌మీరా అలియాస్ నాగుల్‌వలి, తండ్రి: హనీఫ్, 60 సం.లు, పాత బస్టాండ్ ఎదురుగా, ఐ.పి.సి. పెట్రోల్ బంక్ దగ్గర, మంగళగిరి, గుంటూరు జిల్లా
6వ ప్రతివాది: గంటా దుర్గారావు, తండ్రి: శ్రీనివాసరావు, 52 సం.లు, డో. నెం.41-30-50/1, గుడ్ మార్నింగ్ టీ స్టాలు ఎదురుగా, కృష్ణలంక, విజయవాడ
9వ ప్రతివాది: బంగారు ధనలక్ష్మి, భర్త: అనిల్ కుమార్, 35 సం.లు, డో.నెం. 12-12-103/2, భారతనగర్ కాలనీ, బాలానగర్, మూసపేట, హైదరాబాదు, తెలంగాణ.
10వ ప్రతివాది: షేక్ బాజీ, డో. నెం. 24-8-22/3, పుల్లరోడ్డు, చలసానినగర్, రాణీగారితోట, విజయవాడ-13.
12వ ప్రతివాది: మింట్నాల రమణ, తండ్రి: (లేటు) బ్రహ్మానాయుడు, 45 సం.లు, డో.నెం. 41-28-144, మదంశెట్టి సీతమ్మ వీధి, రాణీగారితోట, కృష్ణలంక, విజయవాడ-13
.....3, 5, 6, 9, 10, 12 ప్రతివాదులు
వాది, ప్రతివాదుల మధ్యలో ఉన్న లావాదేవీల/ బాకీల విషయంలో తనను ఇన్‌సాల్వెంటుగా ప్రకటించమని వాది/పిటీషనర్ వేసిన పై నెంబరు పిటీషన్‌లో పైన పేర్కొన్న ప్రతివాదులకు కోర్టు ద్వారాను, మరియు పోస్టు ద్వారాను ఈ సమన్లు అమలు జరుగనందున, శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేర ఈ పత్రికా ప్రకటన ద్వారా అమలుచేయుట జరిగినది. కావున పైన పేర్కొన్న ప్రతివాదులు ది. 03.07.2025వ తేదీన 10.30 ని.లకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏవైనా అక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనియెడల వారి పరోక్షమందు సదరు దావాను / పిటీషనును తీర్మానించెదరు.
తేది: వాయిదా
విజయవాడ తేది: 03.07.2025
గోలి గణేష్ బాబు తరపున
ఉంద్రాజవరపు జాన్ విక్టర్
వల్లిరెడ్డి దుర్గా ప్రసాద్
కె.వి.ఎస్.సత్యనారాయణ
అద్వకేట్స్, విజయవాడ

PUBLIC NOTICE
It is hereby informed that Sri. M. Raju Yadav, has lost/ misplaced document i.e., Original Regd. Development Agreement - Cum - G.P.A." vide Doc. No.5702/2017, dt. 03-7-2017 registered at SRO Serilingampally in favour of M. Raju Yadav, S/o. Late M. Rajaram, pertaining to Land in Sy.No.2, admeasuring 350 Sq.yards, situated at Chandanagar Village, Serilingampally (M) & GHMC, R.R. District, Telangana my client has also lodged a complaint with SHO, Gachibowli Police Station vide Acknowledgement No. 15201706251504496427 for the lost of documents.
It is informed that, any person finding the above mentioned Document may return the same to the address given below or inform the undersigned by phone.
Contact Add.: M. Raju Yadav, Cell: 94403 01188, R/o. H.No. 1-3/1/1, Masjid Banda, Kondapur Village, Serilingam pally, Hyderabad - 500084.
Sd/- B. KRUSHNA
M.A., LL.M.
Advocate
Taranagar, Serilingampally
Hyderabad-19,
Cell: 91334 00365

## చాణిక్యపురి జలమండలి సెక్షన్ ఆఫీసులో కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీలు



**మల్కాజిగిరి జూన్19,ప్రభాతవార్త :** ఈస్ట్ ఆనంద్బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ గురువారం చాణిక్యపురి సెక్షన్ ఆఫీస్ కి వెళ్లారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల ప్రజలు మంచినీటి సరఫరా కలుషితనీరు సరఫరా పై ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకుని రావడంతో చాణిక్యపురి సెక్షన్ కార్యాలయానికి కార్పొరేటర్ వచ్చారు ఆ సమయంలో డీజీఎం మేనేజర్లు కూడా అందుబాటులో లేరు అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేయగా గత ఐదు నెలలుగా అధికార సంతకాలు లేకుండా ఉండడం గమనించారు. మాట్లాడుతూ అధికారులకు బాధ్యతరాహిత్యంగా పనిచేస్తున్నారని ప్రజలు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు ప్రజాప్రతినిధుల ఫోన్లో కూడా సమాధానం ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు . వాటర్ లైన్మెన్లు కూడా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వీరందరి పైన జలమండలి ఎండి కి ఫిర్యాదు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్,డివిజన్ అధ్యక్షుడు సత్యమూర్తి,బ్రహ్మయ్య, రత్న భూషణ్,రాము, రామక్రిష్ణ,కృష్ణ వేణి,మోసిన్,మోహిన్, సోమేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



**మల్కాజిగిరి జూన్19,ప్రభాతవార్త :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మౌలాలి డివిజన్ మోలాలి చిన్నగుట్ట పరిసర ప్రాంతలలో గల 15 అసుర్ ఖానాలలో మొహరం పండుగను పురస్కరించుకొని పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, త్రాగునీరు సౌకర్యం కల్పించాలని, అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయించాలని, రోడ్లలో ప్యాచ్ వర్క్ లను చేయాలని, మోలిక వసతులు కల్పించాలని మోలాలి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అందుకుగాను ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అమినుద్దీన్, ఉస్మాన్, రాజశేఖర్ రెడ్డి, దినేష్, మారుతి ప్రసాద్, అసుర్ ఖానాల నిర్వాహకులు రజాభాయ్ , సాజిద్ హుస్సేన్, సాబర్ భాయ్, సయ్యద్ హబీద్ హాలీ, జావేద్ ,ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధితో పేదలకు మేలు



చెక్కును అందిస్తున్న గంట లక్ష్మారెడ్డి.

**హయత్ నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట లక్ష్మారెడ్డి అన్నారు. పెద్ద అంబర్ పేట్ కు చెందిన వి.నర్సమ్మ అనారోగ్యంతో ఆసుపత్రి పాలు కాగా... ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ఆమెకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 25 వేల రూపాయలు మంజూరు చేయించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గంట లక్ష్మారెడ్డి సదరు చెక్కును గురువారం ఆమెకు అందించారు. కార్యక్రమంలో నాయకులు పసుల కుమార్, మద్దిలి కాళిదాస్, మరియాల భరత్ కుమార్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో అక్రమ కట్టడాలు కూల్చివేత



ఫిర్జాదిగూడ కార్పొరేషన్ లో అక్రమ కట్టడాన్ని కూల్చివేస్తున్నా మున్సిపల్ సిబ్బంది

**మేడిపల్లి జూన్ 19 ప్రభాతవార్త ;** పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రక్కన అనుమతులకు విరుద్ధంగా అక్రమంగా మూడవ అంతస్తు నిర్మాణం చేస్తుండగా మున్సిపల్ కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర్ రావు ఆదేశాలతో టిపిఎస్ జే ప్రశాంతి తమ సిబ్బందితో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో టీపిఎస్ జే ప్రశాంతి ,మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హరిహర క్షేత్రం వార్షికోత్సవ వేడుకలు



హరిహర క్షేత్రంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహిస్తున్న అర్చకులు మంగళగిరి శ్రీనివాసచార్యులు తదితరులు

**మలక్ పేట ,జూన్ 19, ప్రభాతవార్త:** మలక్పేట ఫలితంగా శ్రీ హరిహర క్షేత్రం 66 వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని గణపతి పూజ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాధన, మూలవిరాట్టులకువిశేష అభిషేకం, ఉపనిషత్ పారాయణములు, సాయంత్రం శివకేశవుల కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఈవో మార్తాండ రావు, సభ్యులు శెట్టి విజయకుమార్, సరాపు శ్రీహరి, వణం సత్యేందర్ , రోడ్డ రమేష్, రేణు అగర్వాల్, పారిజాత రెడ్డి, కాసుల చంద్రశేఖర్ శర్మ పాల్గొన్నారు.

# సచివాలయ నగర్‌లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

**వనస్థలిపురం. జూన్.19.ప్రభాతవార్త**



వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని గురువారం బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ మరియు సచివాలయ నగర్ లో జిహెచ్ఎంసి శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి .హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టి లో ఉంచుకుని ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. కాలనీలో పేరుకుపోయిన మట్టి కుప్పలు మరియు చెత్త కుప్పలను తొలగించడం జరుగుతుందని. రోడ్లు శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ నీలిమ,వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సచివాలయ నగర్ కాలనీ అధ్యక్షులు పి.సాంబశివరావు,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు బాబు రావు,జనరల్ సెక్రెటరీ బాల్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్స్ గోపాల్ రెడ్డి, ట్రెజరర్ రవికుమార్,స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీధర్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ యాదయ్య,రవికుమార్,ఇప్ప నరసింహారెడ్డి,చందు,హరి గోపాల్,విజయ్ ఫణి రాజు,సుధీర్ కుమార్, వైదేహి నగర్ కాలనీ ఉపాధ్యక్షులు ఏ కిషన్ రావు, అచ్చయ్య రామ్మోహన్ చౌదరి ,మీనేష్ ,సురేష్ ఆదినారాయణ , సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్ మల్లేశం శానిటేషన్ శీనీతి మరియు పార్టీ నాయకులు శంకరయ్య గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి, కామేశ్,పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, గౌరీ శంకర్, సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## మైనంపల్లి అనుచరులపై ఫోన్ టాంపరింగ్ చేయడం సిగ్గుచేటు

**- మైనంపల్లి హనుమంతరావు అనుచరులు నిరంజన్**

**మల్కాజిగిరి,జూన్19,ప్రభాతవార్త :** మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన పని అని మైనంపల్లి హనుమంతరావు అనుచరులు గుండా నిరంజన్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ప్రస్తుత మెదక్ ఎమ్మెల్యే రోహిత్ బాబు ఫోన్ టాంపరింగ్ లే కాకుండా ప్రధాన అనుచరులైన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్,గుండా నిరంజన్,కపిల్ ల ఫోన్లను ట్యాంపరింగ్ చేసినట్లు అధికారులు నిర్ధారించారు. ఫోన్ టాంపరింగ్ విచారణలు జరుగుతున్న తరుణంలో మైనంపల్లి అనుచరులైన గుండా నిరంజన్ ను బుధవారం ఫోన్ టాపరింగ్ కేసులను దర్యాప్తు చేస్తున్న పోలీసులు విచారించారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మైనంపల్లి హనుమంతరావు అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే అయితే గత ప్రభుత్వ అప్రజాస్వామికం విధానాల వలన అధికారులు ప్రజా ప్రతినిధులు కూడా నేటి ప్రభుత్వంతో విచారణను ఎదుర్కొంటున్నారు.విచారణ అనంతరం గుండె నిరంజన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేడు ప్రజాపాలన కొనసాగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను,గుట్టుచప్పుడు కాకుండా ఎన్నో అరాచకాలను చేసిందని వాటి అన్నిటిని కూడా రేవంత్ రెడ్డి సర్కారు బయటకి తీస్తుందని తెలిపారు.మైనంపల్లి అనుచరులం పై నిగా పెట్టి ఫోన్ ట్యాంపరింగ్ చేయడం అప్పటి ప్రభుత్వం సిగ్గుచేటైన విధానంగా చెప్పారు.దమ్మున్న నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అని వారి అంచలమైన మా ఫోన్లను కూడా వారి అధికారానికి ఎక్కడ దెబ్బ వస్తుందో అని భయంతో ఇలాంటి చట్ట వ్యతిరేక విధానాలకు కేసీఆర్ ప్రభుత్వం అప్పుడు పూనుకుందని చెప్పారు. ఇలాంటి విషయాలన్నిటి పైన రేవంత్ రెడ్డి సర్కార్ సరైన విచారణ చేపడుతుందని చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు.

## నియోజకవర్గ సంపూర్ణాభివృద్ధి కోసం కృషి : మల్ రెడ్డి రంగారెడ్డి

**హయత్ నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని... ప్రజలకు మోలిక సదుపాయలు కల్పించి నియోజకవర్గ సంపూర్ణాభివృద్ధి కోసం కృషి చేస్తున్నానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామ కమాన్ నుండి కొత్తగూడెం చౌరస్తా వరకు సుమారు 2.20 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డు పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సారి రైతుల పంట పెట్టుబడులను త్వరగా అందించేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని, ఇందిరమ్మ ఇళ్లను సైతం మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా... ఇచ్చిన హామీల అమలులో వెనుకంజ వేసేది లేదన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధి జన్మదినం సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తో కలిసి కేక్ ను కట్ చేసారు. బాటసింగారం ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న శ్రీ వాసవి సాయి శ్రీనివాస దేవాలయం మూడవ వార్షికోత్సవ వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర చారి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే.

## గుడిసెవాసులకు పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలి

**-మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్**

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** సైదాబాద్ మండల పరిధిలోని సింగరేణి కాలనీలో సర్వే నెం.65 నుంచి 77, 133 పార్ట్, 125 పార్ట్‌లోని 25 ఎకరాల స్థలంలో పేదలు గుడిసెలు వేసుకుని గత 40 సంవత్సరాల నుంచి ఉంటున్నారని, వీరికి పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలని కోరుతూ హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ గురువారం సైదాబాద్ మండల తహశీల్దార్ జయశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గుడిసెవాసులందరు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారేనని, రెక్కాడితే గాని డొక్కాడని బడుగు జీవులని, వీరిని ఇక్కడ నుంచి వెళ్లగొట్టడానికి సొసైటీల పేరుతో కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. 40 సంవత్సరాలుగా గుడిసెల్లో ఇక్కడే ఉంటున్న వీరికి ఆధార్ కార్డు, కరెంటుబిల్లులు, రేషన్ కార్డులు ఉన్నాయని, రెవిన్యూ అధికారులు గుడిసెవాసులందరికి వెంటనే పొజిషన్ సర్టిఫికేట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సొసైటీ పేరుతో చేస్తున్న కుట్రలను తాము అడ్డుకుంటామని, అవసరమైతే ముఖ్యమంత్రిని కలుస్తామని, గుడిసెవాసులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగరిగారి దాస్, గౌసియా, కిషన్ నాయక్, గని, అలివేలు, కృష్ణవేణి, లక్ష్మణ్‌రావు, అక్బర్, శంకర్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మార్వో జయశ్రీకి వినతిపత్రం అందజేస్తున్న వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్

## నమస్తే ప్రాజెక్ట్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి : మీర్‌పేట్ కమీషనర్ జానేశ్వర్

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమస్తే (నేషనల్ యాక్షన్ ఫర్ మెకానైజ్డ్ సానిటేషన్ ఇకో సిస్టం) ప్రాజెక్ట్ కార్యక్రమాలను మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విజయవంతం చేయాలని కమీషనర్ ఆర్.జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో నమస్తే ప్రాజెక్ట్‌ను కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన నమస్తే ప్రాజెక్ట్‌కు సంబంధించిన ముఖ్య ఉద్దేశ్యాలను వివరించి అధికారులకు, సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, ఈ శ్రామ్ కార్డుల జారీ, పిపిఇ కిట్స్, సానిటేషన్ యంత్రాలకు సంబంధించిన సబ్సిడీ రుణాలు, స్వచ్ఛ ఆటో డ్రైవర్ కమ్ ఓనర్, హెల్పర్లు, ర్యాక్ పిక్కర్స్, స్క్రాబ్ షాపు డీలర్లు, పారిశుధ్యం తదితర అంశాల గురించి కమీషనర్ కూలంకషంగా వివరించారు. పారిశుధ్య కార్మికులకు ఆయుష్మాన్ కార్డుల జారీకి వివరాల నమోదు, ఆధార్, కెవైసి, జీరో బ్యాంకు ఖాతాల ప్రొఫైలింగ్ శిబిరం తదితర వాటిని నమస్తే ప్రాజెక్ట కింద చేయడం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చంద్రప్రకాశ్‌రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ డి.చంద్రశేఖర్‌రెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్, నమస్తే ప్రాజెక్ట్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ యోగేష్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ చిన్ని కృష్ణ, నవజీవన్ రిసోర్స్ ఆర్గనైజేషన్ సభుయడు నర్సింహ, టౌన్ మిషన్ కో-ఆర్డినేటర్ లక్ష్మయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాము, వార్డు ఆఫీసర్లు, పారిశుధ్య జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నమస్తే ప్రాజెక్ట్ కార్యక్రమాలను వివరిస్తున్న మీర్‌పేట్ కమిషనర్ జ్ఞానేశ్వర్

## వంద రోజుల యాక్షన్ ప్లాన్ లక్ష్యాలను సాధించాలి : బడంగ్‌పేట్ కమిషనర్ సరస్వతి

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలని కమీషనర్ పి.సరస్వతి కార్పొరేషన్ అధికారులకు, వివిధ విభాగాల సిబ్బందికి సూచించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో కమీషనర్ ఆధ్వర్యంలో వంద రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరోసారి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఉద్దేశ్యాలను, లక్ష్యాలను కమీషనర్ వివరించారు. నిర్దేశిత గడువు పూర్తయ్యే నాటికి నిర్దిష్టమైన సత్ఫలితాలను సాధించాలని ఆమె కోరారు. కార్పొరేషన్ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను పరిష్కరించానలి కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ శ్యామ్ సుందర్, డిఇఇ వెంకన్న, సానిటరీ ఇన్స్‌పెక్టర్ వంకాయల యాదగిరి, రెవెన్యూ ఆఫీసర్ వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా అధికారి శంకర్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మౌనిక, పలువురు వార్డు ఆఫీసర్లు, సానిటేషన్ సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.



వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ఉద్దేశ్యాలను వివరిస్తున్న బడంగ్‌పేట్ కమీషనర్ సరస్వతి

## సఫిలగూడ లేక్ పార్క్ అభివృద్ధికి రూ. 40లక్షలు

**- మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్**



**నేరెడ్ మెట్, జూన్ 19,ప్రభాతవార్త :** సఫిలగూడ లేక్ పార్క్ అభివృద్ధికి దాదాపు 40 లక్షల రూపాయలతో చెప్పట్టిన ప్రధాన ద్వారం,అస్టేటిక్ పెయింటింగ్ పనులకు కార్పొరేటర్ శ్రవణ్ సమక్షంలో ఈ ఈ లక్ష్మణ్ పూజ కార్యక్రమం చేపట్టి పనులు ప్రారంభించారు.ప్రత్యేక జీహెచ్ ఎమ్ సి ఇంజనీర్లు తయారు చేయించిన ప్రధాన ద్వారము దోర్ ను ఈఈ లక్మాన్ అద్వర్యంలో ఏ. ఈ నవీన్, మహేష్, రమేష్ క్రేన్ ద్వారా పర్యవేక్షించడం జరిగిందని కార్పొరేటర్ శ్రవణ్ పేర్కొన్నారు.అదే విధంగా చెరువులో గుర్రపు దెక్క పనులను పరిశీలించిన శ్రవణ్, అధికారులు పనులను వేగవంతం చెయ్యాలని ఎంతోమలజీ ఏ. ఈ వనజ ను కోరారు. మినీ ట్యాంక్ బండ్ పై ఎటువంటి విగ్రహాలు వద్దు వాకర్ అసోసియేషన్ సభ్యులు నూతన అభవృధి పనుల పట్ల హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ట్యాంక్ బండ్ పై ఎటు వంటి విగ్రహాలు వద్దని అధికారులని కోరారు. ట్యాంకబండ్ పై వినాయక చవితి, లాఫింగ్ క్లబ్, యోగ వంటి వాటితో ప్రజలు ఆహ్లాదంగా వున్నారని, విగ్రహాలు పెట్టడం వల్ల ప్రదేశం ఇరుకుగా మరి మొత్తం చెడిపోతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో స్పైడర్ శ్రీనివాస్, నందు, మురళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఎల్‌బినగర్ ఇంఛార్జిగా మంత్రి జగన్ నియామకం



మంత్రి జగన్‌కు నియామక పత్రం అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు రాములు

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ ఎల్‌బినగర్ నియోజకవర్గం ఇంఛార్జిగా చంపాపేట డివిజన్‌కు చెందిన మంత్రి జగన్ నియమితులయ్యారు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా బిఎస్‌పి అధ్యక్షుడు పల్లటి రాములు,నమంత్రి జగన్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జగన్ మాట్లాడుతూ ఎల్‌బినగర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో బిఎస్‌పిని బలోపేతం చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలందరికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ బిఎస్‌పి అధిష్ఠానం చేపట్టే అన్ని కార్యక్రమాలను ఎల్‌బినగర్ నియోజకవర్గంలో విజయవంతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జి దొడ్డి శ్రీనివాస్, రవి కుమార్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## రైతుభరోసాతో రైతన్నల్లో సంతోషం : రాజశేఖర్‌రెడ్డి



మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలోని రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని జిహెచ్‌ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి రైతు భరోసా పంపిణీ చేస్తున్న నేపథ్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి కలిసారు. అనంతరం రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ సన్నాలకు బోనస్, రైతు రుణమాఫీ, రైతు భరోసాతో అన్నదాతలు సంతోషంగా ఉన్నారని అన్నారు. వానాకాలం రైతు భరోసా కింద నాలుగు రోజుల్లోనే 62.47 లక్షల మంది రైతులకు 106.74లక్షల ఎకరాలకు సంబంధించి రూ.6404.70 కోట్ల రైతు భరోసా నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.

## విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న భవానిశంకర్‌గౌడ్

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని బండ్లగూడ గ్రామ కమిటీ అధ్యక్షులు చెరుకు భవానిశంకర్‌గౌడ్ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ బండ్లగూడ ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు ఆయన పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం కృషి ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించడంతోపాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం, పుస్తకాలు, దుస్తులను కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బండ్లగూడ విద్యా కమిటీ చైర్మన్ ఎం.అరుణ, గ్రామ కమిటీ జనరల్ సెక్రెటరీ తూర్పాటి నారాయణ, ఉపాధ్యక్షులు మెట్టు మురళిగౌడ్, ట్రెజరర్ సురేష్‌గౌడ్, నాగేల్లి సహదేవ్‌గౌడ్, పంగ గౌతమ్, కందికంటి రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబం:దేప




రక్తదాన శిబిరంలో పాల్గొన్న దేవ భాస్కర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** దేశం కోసం అనేక త్యాగాలు చేసిన ఘనత గాంధీ కుటుంబానికి దక్కుతుందని టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్తపేట చౌరస్తాలోని ఎన్‌ఎస్‌యుఐ నాయకులు రంజిత్ ఆధ్వర్యంలో ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరానికి దేప భాస్కర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్‌జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమే అన్నారు. దేశంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్. యాదయ్య, నల్లంకి ధనరాజ్‌గౌడ్, ధనరాజ, ఇమ్రాన్ అలీ, జంగారెడ్డి, దంతోజు నరసింహచారి, సంతోష్, కౌశిక్‌రెడ్డి, అప్జల్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి



ప్రదర్శనలో పాల్గొన్న రంగ నరసింహగుప్త

**ఎల్.బి.నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్తా పేర్కొన్నారు. మాస్ శానిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం చైతన్యపురి డివిజన్‌లోని న్యూమారుతినగర్ , నార్త్‌మారుతినగర్, ఫణిగిరి లక్ష్మినర్సింహ కాలనీలలో రోడ్లను శుభ్రం చేసే కార్యక్రమంలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్బీనగర్ సర్కిల్‌లోని సుమారు వందమంది పారిశుద్ధ సిబ్బందితో మూడు రోజులపాటు స్థానిక కాలనీలలో పారిశుద్ధ నిర్వహణ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డిఈ చందన, ఇన్స్పెక్టర్‌లు, కాలనీ అధ్యక్ష కార్యవర్గసభ్యులు నీరంకి రవి, ప్రభాకర్, శ్రీనివాస్‌కృష్ణ, సత్తయ్య, మురళి, రవి కేశవ, సాంబిరెడ్డి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్‌యాదవ్, రుద్రారపు శంకర్, వినోద్‌యాదవ్, నరేందర్ రెడ్డి, ఉలిపే శివ, రాజేష్ , భస్కర్‌గౌడ్,నితిన్,వెంకటరమణ, ఆనంద్ పాల్గొన్నారు.

## మైనారిటీ పేదలకు అండగా ఉంటాం : సబితా ఇంద్రారెడ్డి



జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఖుబా కాలనీలో పర్యటిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఖుబా కాలనీలో హైడ్రా నోటీసులు జారీ అయిన స్థానిక మైనారిటీ పేదలకు తాము అండగా ఉండి వారి ఇళ్లను కూల్చనీయకుండా చూస్తామని మాజీ మంత్రి, నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆమె కాలనీలో పర్యటించి నోటీసులు అందుకున్న స్థానిక మైనారిటీలకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితి ఉన్న ఇక్కడి మైనారిటీల నివాసాలను కూల్చాలనుకోవడం అన్యాయమని అన్నారు. హైడ్రా ఈ చర్యలను మానుకోవాలని ఆమె సూచించారు. రూపాయి రూపాయి పోగుచేసి నిర్మించుకున్న స్థానిక మైనారిటీలు భూఅక్రమణదారులు కారని ఆమె తెలిపారు. వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని ఆమె హామీనిచ్చారు. అనంతరం సబితారెడ్డి బాలాపూర్ ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి స్థానికులకు అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మున్సిపాలిటీ మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సూరెడ్డి కృష్ణారెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, స్థానిక నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాహుల్‌ను ప్రధానిగా చూడాలన్నదే కాంగ్రెస్ కార్యకర్తల కోరిక : నవారు మల్లారెడ్డి

**సరూర్‌నగర్, జూన్ 19 ప్రభాతవార్త:** రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చూడాలన్నదే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కోరిక అని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, 24వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ నవారు మల్లారెడ్డి అన్నారు. అల్మాస్‌గూడ గ్రామంలో నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో లోక్‌సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, స్థానికులకు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలను, సర్వాన్ని త్యాగం చేసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ ప్రధాని అయ్యే వరకు కార్యకర్తలు విశ్రమించరని అన్నారు. ఈ కార్యక్రమంలో సరూర్‌నగర్ మాజీ జడ్పీటిసి బంగారు సత్యనారాయణ, భాగ్యనగర్ సొసైటీ మాజీ డైరెక్టర్ కుంచ నాగేందర్‌గౌడ్, పార్టీ నాయకులు మల్లారి శ్రీధర్‌రెడ్డి, రామిడి శ్రీనివాస్‌రెడ్డి, నవారు ప్రభాకర్‌రెడ్డి, దిండు శ్రీనివాస్‌గౌడ్, బిక్షపతిరెడ్డి, ఎద్దు ప్రతాప్‌రెడ్డి, బోయపల్లి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు వంశీ దిలీప్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, చంద్రం, వంకర్, మహేష్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**సైదాబాద్, జూన్ 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, పార్లమెంటు సభ్యులు రాహుల్‌గాంధీ పుట్టిన రోజు వేడుకలను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో గాంధీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, అట్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు పంపిణీ చేశారు.